ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

మెదక్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా

మెదక్ అర్బన్, డిసెంబర్ 31 ప్రభాతవార్త:

ఆంగ్లనామ నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని జిల్లా ప్రజలకు జిల్లా కలెక్టర్ రాజర్షిషా శుభాకాంక్షలు తెలిపారు. 2024 ఏడాది ప్రతి ఒక్కరికీ శుభాలు చేకూర్చాలని, ప్రతి కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. జిల్లా ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని అభిలషించారు.

కొత్త ఏడాదిలోకి సరికొత్త ఆలోచనలు, ఆశయాలు, ఆకాంక్షలతో ముందుకు సాగాలని, ఎల్లవేళలా మంచి జరగాలనే ఆకాంక్షించచారు. నూతన సంవత్సరంలో మరింత పట్టుదల, అవిరళ కృషితో విజయాలను కైవసం చేసుకోవాలని ఆకాంక్షించారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలులో కొత్త సంవత్సరంలో రెట్టించిన ఉత్సాహంతో పనిచేస్తూ జిల్లాను మరింత వడివడిగా ప్రగతి పథాన పయనింపజేసేందుకు కలిసిగట్టుగా కృషిని కొనసాగిద్దామని పిలుపునిచ్చారు.

భర్త మృతిని తట్టుకోలేక భార్య ఆత్మహత్య

జహీరాబాద్, డిసెంబరు 31, ప్రభాతవార్త: భర్త మృతిని తట్టుకోలేక మనోవేదనకు గురైన భార్య ఆత్మహత్య చేసుకున్న సంఘటన చిరాగ్‌పల్లి పోలీసు ఠాణా పరిధిలోని కాశీపూర్ గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. చిరాగ్‌పల్లి ఎస్ఐ నరేష్ కుమార్ కథనం ప్రకారం ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని కాశీపూర్ తమ్మలి శేఖర్ గత నెల రోజుల క్రితం ఆనారోగ్యంతో అవస్థలు పడుతూ ఆత్మహత్య చేసుకుని మృతి చెందాడన్నారు. భర్త మృతి చెందిన నెల రోజుల నుంచి మృతుడి భార్య తమ్మలి మహాదేవి (40) లోలోపల మదన పడుతూ ఉండేదన్నారు. ఆదివారం ఉదయం జీవితంపై విరక్తి పొందిన మహాదేవి ఉదయం బహిర్భూమికి వెళ్లి వ్యవసాయ క్షేత్రం ఆవరణలోని బావిలో దూకి ఆత్మహత్య చేసుకుందన్నారు. బహిర్భూమికి వెళ్లిన తల్లి ఎంతకూ ఇంటికి తిరిగి రాకపోవడంతో అనుమానం పొందిన కుమారుడు తమ్మలి వీరేశం అటుగా వెళ్లి చూడగా వ్యవసాయ బావిలో తల్లి మతదేహాన్ని గమనించాడన్నారు. మృతురాలు తమ్మలి మహాదేవి కుమారుడు తమ్మలి నరేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, శవాన్ని పోస్టుమార్టం నిమ్తితం జహీరాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నరేష్ కుమార్ వివరించారు.

ఎస్టీయుటిఎస్ నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి దామోదర్ రాజనర్సింహా తదితరులు

ఎస్టీయుటిఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

సంగారెడ్డి మున్సిపాలిటి, డిసెంబరు 31, ప్రభాతవార్త:

స్టేటనటీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్(ఎస్‌టియుటిఎస్) నూతన సంవత్సరం 2024 క్యాలెండర్‌ను రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా ఆదివారం ఆవష్కరించారు. సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సయ్యద్ సాబేర్ ఆధ్వర్యంలో జరగిన క్యాలెండర్ ఆవిష్కరణ అనంతరం ఉపాధ్యాయుల సమస్యలను మంత్రి దామోదర్ రాజనర్సింహా దృష్టికి తీసుకుపోయామని అధ్యక్షులు సయ్యద్ సాబేర్ తెలిపారు. సమ్యలను విన్న మంత్రి పరిష్కారానికి సానుకూలంగా స్పందిస్తూ ప్రజా ప్రభుత్వం ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వంగా పనిచేస్తుందని మంత్రి పేర్కొన్నారన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రాథోడ్, జిల్లా ఆర్థిక కార్యదర్శి రమణ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రమేష్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి ఆఫీస్ జీవన్ రాథోడ్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ప్రతాపరెడ్డి, పటాన్‌చెరు మండల అధ్యక్షులు సుందర్‌రావు, జిల్లా నాయకులు కిషన్, సిద్దారెడ్డి, రూప్‌సింగ్, ఖయ్యూం, ఎన్‌కే షా అలీ, నరసింహ రాజు, శ్రీనివాసులు, యాదగిరి, ప్రకాష్, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

స్పీకర్‌ను కలుసుకున్న ఏఐటిఎఫ్ నాయకులు

స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను కలుసుకున్న ఏఐటిఎఫ్ నాయకులు

జహీరాబాద్, డిసెంబరు 31, ప్రభాతవార్త: శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను ఆదివారం ఎఐటిఎఫ్‌నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. బంఆజార సమస్యలను స్పీకర్ దృష్టికి తీసుకుపోయినట్లు ఏఐటిఎఫ్ నాయకులు తెలిపారు. సేవాలాల్ జయంతి పర్వదినం రోజున ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించేలా చూడాలని వినతి చేశామని ఏఐటిఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వినయ్ పవర్, జాతీయ అధ్యక్షులు జి వెంకన్నలు పేర్కొన్నారు. స్పీకర్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకున్న నాయకులు ఆలువాతో స్పీకర్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఏఐటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు రాఘవన్, ప్రధాన కార్యదర్శి సురేష్, అభిలేష్, రాష్ట్ర యూత్ అధ్యక్షులు గోవింద్, మొగుడంపల్లి మండల అధ్యక్షులు రవి పవర్ తదితరులు పాల్గొన్నారు.

కూచిపూడి నృత్యప్రదర్శనలో అమూల్యకు డాక్టరేట్

అమీన్‌పూర్, డిసెంబర్ 31 ప్రభాతవార్త:

అమీన్‌పూర్ మండలం బీహెచ్ఈఎల్ మెట్రో కాలనీకి చెందిన డి. అమూల్యరెడ్డి కూచిపూడి నృత్యంలో గౌరవ డాక్టరేట్ పట్టాను పొందారు. బెంగళూరులోని ఆసియా ఇంటర్నేషనల్ కల్చరల్ అకాడమీలో అమూల్యకు అరుదైన గౌరవం దక్కింది. చిన్ననాటి నుంచి సాంస్కృతిక నృత్యప్రదర్శ పట్ల ఆసక్తితో కూచిపూడి నృత్య ప్రదర్శనలో శిక్షణ పొంది పలు స్టేజీలపై ప్రదర్శన ఇచ్చారు. తనకు ఇష్టమైన కూచిపూడి నృత్య ప్రదర్శనలో గౌరవ డాక్టరేట్‌ను అందుకోవడం సంతోషంగా ఉందని అమూల్య అన్నారు. సామాజిక సేవలో భాగంగా సంస్కృతిని కాపాడేలా ఆసక్తిగల వారికి శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రోత్సహించిన తల్లిదండ్రులు శ్రీధర్, ప్రవీణరెడ్డిలకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

రాష్ట్ర చిహ్నాల రూపకర్తకు మంత్రి సత్కారం

మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్, డిసెంబరు 31, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర చిహ్నాల రూపకర్త, రాష్ట్ర ఉద్యమంలో కీలకంగా పనిచేసి ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వ చిహ్నాలను రూపొందించిన హుస్నాబాద్ నియోజకవర్గంలోని అక్కన్నపేట మండలం కట్కూర్ గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు యామరాజును రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ ఆదివారం తస్కరించారు. యామరాజు ఉద్యమ ప్రస్థానం,తను రూపొందించిన రాష్ట్ర చిహ్నాల గురించి తెలుసుకున్న మంత్రి తనకు కార్యాలయానికి రప్పించుకుని అభినందించి సత్కరించారు. కార్యక్రమంలో కవి ముక్కర సంపత్ ఉన్నారు.

దర్గాను దర్శించుకున్న మాజీ మంత్రి

జహీరాబాద్ (కోహీర్), డిసెంబరు 31, ప్రభాతవార్త:

నియోజకవర్గంలోని మండల కేంద్రమైన కోహీర్ పట్టణంలోని దర్గాలో కొనసాగిన ఉర్సు ఉత్స వాల్లో ఆదివారం మాజీమంత్రి, నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి డాక్టర్ చంద్ర శేఖర్ పాల్గొన్నారు. ఉర్సు ఉత్సవాలకు చేరుకున్న మాజీ మంత్రిని ఉర్సు నిర్వాహకులు సాదరంగా స్వాగతం పలుకగా చంద్రశేఖర్ దర్గకు దట్టీని సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో దర్గా నిర్వాహకులు షాకత్ అలీ, కాంగ్రెస్ నాయకులు రామలింగారెడ్డి, హర్షద్ అలీ, శాఖీర్ అలీ, జవీద్, నర్సింహారెడ్డి, మోసీన్, మాజిద్, శ్రీనివాస్‌రెడ్డి, అయూబ్ పాల్గొన్నారు.

కోహీర్‌లో దర్గాకు చాదర్‌ను సమర్పిస్తున్న మాజీ మంత్రి చంద్రశేఖర్

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి

రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్

హుస్నాబాద్, డిసెంబరు 31,ప్రభాతవార్త

రాష్ట్రంలోని ప్రజల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి వచ్చిన ఆయనకు ప్రజల నుండి వినతుల వెల్లువ కొనసాగింది. ప్రజల సమస్యలను క్లుప్తంగా తెలుసుకున్నారు. వచ్చిన అన్ని వినతులను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. గౌరవెల్లి ప్రాజెక్టు ముంపు నిర్వాసితులు తమ సమస్యల విషయంపై మంత్రిని కలవగా సానుకూలంగా స్పందించిన ఆయన సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు. అనంతరం ముందస్తు నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొని కేక్‌కట్ చేసి పార్టీ శ్రేణులకు తినిపించారు. ప్రజలు కోరుకున్న విధంగా అన్ని పూర్తవుతాయని చెప్పారు. నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2024 సంవత్సరం మార్పుకు శ్రీకారం చుట్టాలని ఆకాంక్షించారు. అర్హులందరికీ ఆరు గ్యారంటీలు ఇచ్చిన హామీ మేరకు అమలు చేసే విధంగా పని చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి మెంబర్ కేడం లింగమూర్తి,సింగిల్ విండో చైర్మెన్ బొలిశెట్టి శివయ్య, పార్టీ జిల్లా కార్యదర్శి చిత్తాని రవీందర్, సామాజిక సేవకురాలు కర్ణకంటి మంజులరెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చిత్తారి పద్మ,కౌన్సిలర్లు వల్లపు రాజు, భూక్య సరోజన, పున్న లావణ్యసది, మైదంశెట్టి వీరన్న, పెరుమండ్ల నర్సాగౌడ్, వెన్న రాజు, బురుగు కిష్టస్వామి తదితరులు పాల్గొన్నారు.

317 జీవోను సవరించాలని ఉద్యోగుల వినతి...

తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు తీసుకొచ్చిన 317 జీవోను సవరించి తమకు న్యాయం చేయలాలని ఉద్యోగ ఉపాధ్యాయులు రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌కు వినతి పత్రం అందజేశారు. ఆదివారం నియోజకవర్గానికి చెందిన కొంత మంది ఉద్యోగులు హుస్నాబాద్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయనను కలసి ఈ జీవో ద్వారా తమకు జరిగిన అన్యాయాన్ని వెల్లబోసుకున్నారు. ఈ సందర్భంగా వారు మంత్రితో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఈ జీవో ద్వార ఉద్యోగులందరికి తీవ్ర అన్యాయం జరిగిందని,ఎంతో మంది ఉద్యోగులు తమ కుటుంబాలకు దూరం కావాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఉద్యోగులు ఇలాంటి ఒత్తిడి తట్టుకోలేక గుండెపోటుతో మరిణించారన్నారు. ఈ విషయంపై స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ ఈ విషయాన్ని ముఖ్యమంత్రి కెసిఆర్ దృష్టికి తీసుకెల్లి సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 317 జీవొ బాదితుల సంఘం కరీంనగర్ జిల్లా ఇంచార్జీ బూట్ల రాజమల్లయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దత్తాత్రి, నాయకులు శ్రీనివాస్ వినిత్,కాయిత శ్రీనివాస్‌రెడ్డి, భాస్కర్, మల్లయ్య, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్, రాజిరెడ్డి, సాజిద్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నూతన సంవత్సర కేక్‌కట్ చేస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్

చెరుకు బిల్లులు ఇప్పించేందుకు చర్యలు తీసుకోవాలి

ఆత్మ కమిటీ చైర్మన్, బిఆర్ఎస్ నేతలు

జహీరాబాద్, డిసెంబరు 31, ప్రభాతవార్త:

చెరుకు రైతులకు బకాయి డబ్బులు ఇప్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని ఆత్మ కమిటి చైర్మన్ పెంటారెడ్డి, బిఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చైర్మన్ పెంటారెడ్డి బిఆర్ఎస్ నాయకులతో కలిసి మాట్లాడుతూ ట్రైడెంట్ చక్కర కర్మాగార యాజమాన్యం రైతులకు 9 కోట్ల రూపాయలు బకాయిపడినట్లు గుర్తు చేశారు. రైతులకు కర్మాగారం యాజమాన్యం బకాయిపడ్డ డబ్బులను ఇప్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా చొరవ తీసుకోవాలన్నారు. రైతులకు బకాయి డబ్బులు అందకపోవడంతో పడరాని పాట్లు పడాల్సి వస్తోందని విచారం వ్యక్తంచేశారు. మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు సమక్షంలో గతంలో కర్మాగార యాజమాన్యంపై బకాయిల చెల్లింపుకు ఒత్తిడి తీసుకురాగా బకాయిలు ఇగో చెల్లిస్తాం, అగో చెల్లిస్మాంటూ యాజమాన్యం హామీలు ఇచ్చిందే తప్ప బకాయిలు చెల్లించలేదని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులకు బకాయి డబ్బులు ఇప్పించడంతో పాటు చెరుకును గానుగాడించేందుకు కర్మాగారంను వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చెరుకు బకాయిల చెల్లింపు కొరకు ప్రభుత్వం కర్మాగార యాజమాన్యానికి రెవిన్యూ యాక్ట్ ప్రకారం నోటీసులు జారీ చేసినట్లు తెలిసిందని, జనవరి 10వ తారీఖున కర్మాగారాన్ని వేలం వేసేందుకు సిద్దంగా ఉందని పేర్కొన్నారు. సమావేశంలో ఝరాసంగం మండలం జడ్పీటిసి సభ్యులు వినిత నరేష్, జహీరాబాద్, మొగుడంపల్లి, ఝరాసంగం, కోహీర్ మండలాల బిఆర్ఎస్ అధ్యక్షులు తట్టు నారాయణ, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేశం, నరసిం హులుయాదవ్, ఇప్పెపల్లి సొసైటీ చైర్మన్ మచ్చేం దర్, రైతు సమన్వయ కన్వీనర్ సుభాష్‌రావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆత్మ కమిటీ చైర్మన్ పెంటారెడ్డి

రాష్ట్ర స్థాయి యువజనోత్సవాలకు తారా వలంటీర్లు

సంగారెడ్డి టౌన్, డిసెంబరు 31, ప్రభాతవార్త:

సంగారెడ్డి జిల్లా యువజన శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి యువజనోత్సవంలో పట్టణంలోని తారా కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. జిల్లా స్థాయిలో ప్రతిభ చాటిన విద్యార్థులను రాష్ట్ర స్థాయి యువజనోత్సవాలకు ఎంపిక య్యారని తారా ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల డాక్టర్ కెఎస్ఎస్ రత్నకుమార్ పేర్కొన్నారు. జిల్లాస్థాయిలో జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో స్టోరీ రైటింగ్‌లో బిఎస్‌సి ద్వితీయ సంవత్సరం విద్యార్థి బి.ఆరుణ్, పెయింటింగ్‌లో బిఎస్‌సి తృతీయ సంవత్సరం విద్యార్థులు బి.ఉష, బి.సౌమ్య, డిక్లమేషన్‌లో బిఎ ద్వితీయసంవత్సరం విద్యార్థి జి రంజిత్ రెడ్డి, బిఎ తృతీయ సంవత్సరం విద్యార్థి ఉమేరా షహిస్తా, ఫోటో గ్రఫీలో బిఏ, బిఎస్‌పి తృతీయ సంవత్సరం విద్యార్థులు ఎంఏ ఇర్ఫాన్, బి సౌమ్యలు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చాటిన విద్యార్థులను జనవరి 12 నుంచి 16 వరకు నిర్వహించే జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధిస్తారని ప్రిన్సిపాల్ వివరించారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్‌తో పాటు కళాశాల వైస్ ప్రిన్సిపాల్, అధ్యాపకులు డాక్టర్ జోత్స్న, డాక్టర్ రవికుమార్, ఎన్ఎస్ఎస్ అధికారి జగదీశ్వర్ అభినందించారు.

పుల్కల్ ఎస్ఐగా పాటిల్ క్రాంతికిరణ్

పుల్కల్, డిసెంబరు 31, ప్రభాతవార్త: పుల్కల్ పోలీసు ఠాణా ఎస్ఐగా పాటిల్ క్రాంతికుమార్ ఆదివారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. హైదరా బాద్ సిటీ పోలీస్ కమిషనరేట్ నుంచి పుల్కల్ ఠాణాకు పోలీసు ఉన్న తాధికారులు బదిలీచేశారు. పోలీసు ఠాణకు చేరుకున్న ఎస్ఐ పాటిల్ క్రాంతి కుమార్‌ను పోలీసు సిబ్బంది సాదరంగా స్వాగతం పలుకగా ఎస్ఐగా పాటిల్ క్రాంతి కుమర్ పదవీ బాధ్యలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ క్రాంతికుమార్ మాట్లాడుతూ డిసెంబరు 31 రాత్రికి మద్యం తాగి ప్రజలను పరేషాన్ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఎంపిడిఓ నూతన కార్యవర్గం

సంగారెడ్డి మున్సిపాలిటి, డిసెంబరు 31, ప్రభాతవార్త: సంగారెడ్డి జిల్లా మండల పరిషత్ అభివృద్ధి అధికారుల(ఎంపిడిఓ) నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంగారెడ్డి పట్టణంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో జిల్లా ఎంపిడిఓలు సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా ఆకుల రవీందర్(సంగారెడ్డి), ప్రధానకార్యదర్శిగా షజీలుద్దీన్ (మనూర్), కోశాధికారి జి వెంకటేశం (రాయికోడ్), జిల్లా కార్యనిర్వాహక సభ్యులు యం బన్సిలాల్ (పటాన్‌చెరు), ఎస్‌పి జయలక్ష్మి (పుల్కల్)లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షులు ఆకుల రవీందర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

అమ్మవారి నామస్మరణతో మార్మోగిన ఏడుపాయల

పాపన్నపేట, డిసెంబరు 31, ప్రభాతవార్త:

పవిత్ర పుణ్యక్షేత్రం ఏడుపాయల వనదుర్గ భవాని మాత ఆలయం శోభకృత నామ సంవత్సరం ఆఖరి ఆదివారం భక్తులతో సందడిగా మారింది. ఆలయానికి సదూర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకోవడంతో ఆలయ పరిసరాలను అమ్మవారి నామస్మరణతో మార్మోగాయి. ఆలయానికి చేరుకున్న భక్తులు తమ మొక్కుబడిలో భాగంగా అమ్మవారికి తలనీలాలు సమర్పించి మంజీర పాయల్లో పుణ్య స్నానాలు ఆచరించి అమ్మవారికి బోనాలు సమర్పించి కుంకుమార్చన పూజా కార్యక్రమాలు, ఒడి బియ్యం సమర్పించారు. అమ్మ వారి దర్శనానికి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా ఆలయ కమిటి చైర్మన్ సాతెల్లి బాలగౌడ్, ఈఓ మోహన్‌రెడ్డి, సిబ్బంది సూర్య శ్రీనివాస్, మదుసూదన్‌రెడ్డి, రవి వీర్‌కుమార్, లక్ష్మీనారాయణ, ప్రతాప్‌రెడ్డి, తోట నరసింహులు, వరుణాచారి, రాజు, యాదగిరి తదితరులు తగు ఏర్పాటు చేశారు. ఆలయానికి చేరుకున్న భక్తులతో ఆలయ అర్చకులు శంకర శర్మ, పార్థివ శర్మ, మురళీదర్‌లు వేద మంత్రాలు పలుకుతూ పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

పూజలందుకుంటున్న వనదుర్గ మాత, దర్శనానికి బారులు తీరిన భక్తులు

జిల్లాలో 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు

-జిల్లా ఇన్‌చార్జి ఎస్పీ సిహెచ్. సింధుశర్మ

మెదక్ అర్బన్, డిసెంబర్ 31 ప్రభాతవార్త:

మెదక్ జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని జనవరి 1వ తేదీ నుండి 7వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా 30, 30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని మెదక్ జిల్లా ఇంచార్జి ఎస్పీ సీహెచ్. సింధుశర్మ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా జిల్లా ప్రజలు ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్‌లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని తెలిపారు. అలాగే ప్రజా ధనానికి నష్టం కలిగించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని హెచ్చరించారు. కాబట్టి జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు తమకు ఈ విషయంలో సహకరించాలని తెలిపారు.

బిజెపి నుంచి కృష్ణమాచారి సస్పెండ్

సిద్దిపేట ప్రభాతవార్త ప్రతినిధి

బిజెపి సోషల్ మీడియా జిల్లా కో కన్వీనర్‌గా కొనసాగుతున్న కృష్ణమాచారిని ఆ పార్టీ నుండి సస్పెండ్ చేయడం జరిగిందని ఆదివారం బిజెపి జిల్లా అధ్యక్షులు దూది శ్రీకాంత్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కృష్ణమాచారి సామాజిక మాధ్యమాల్లో తన ఇష్టం వచ్చినట్లు పోస్టులు పెడుతూ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని అందుకే అన్ని పార్టీ నుండి సస్పెండ్ చేసినట్లు తీర్మానించడం జరిగిందన్నారు.పార్టీ నియమ, నిబందనలు ఎవరు ఉల్లంగించినా చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఆల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జాతీయ ఉపాధ్యక్షుడిగా జగదీశ్వర్

సిద్దిపేట ప్రభాతవార్త ప్రతినిధి

ఫెడరేషన్ జాతీయ ఉపాధ్యక్షులుగా జగదీశ్వర్‌ను సత్కరిస్తున్న దృశ్యం

ఆల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జాతీయ ఉపాధ్యక్షులుగా టిఎన్‌జిఒఎస్ అధ్యక్షులు జగదీశ్వర్ ఎన్నికయ్యారు. ఎన్నికైన జగదీశ్వర్‌ను ఆదివారం సిద్దిపేట జిల్లా టిఎన్‌జిఒఎస్ అధ్యక్షులు గ్యాదరి పరమేశ్వర్, కార్యదర్శి విక్రంరెడ్డిలు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ఉద్యోగుల సమస్యలే కాకుండా జాతీయ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా కృషి చేయాలన్నారు.

ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు

సిద్దిపేట ప్రభాతవార్త ప్రతినిధి

సిద్దిపేట జిల్లా ప్రజలకు మాజీ మంత్రి, సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్‌రావు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరంలో నూతన ఆలోచనలు, ఆశయాలు, లక్ష్యాలతో ప్రజలు ముందుకు సాగాలని, మంచి జరగాలని ఆకాక్షించారు. ఈ సంవత్సరం ప్రతీ ఒక్కరి ఇంట్లో ఆనంద జీవితం గడపాలని కోరుకున్నారు. విద్యార్థులు,యువత నూతన లక్ష్యాలు ఏర్పాటుచేసుకుని దాటిని చేరుకునేలా ప్రతీ ప్రణాళిక తో ముందుకు సాగాలని కోరారు.2023 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ 2024లో అడుగుపెడుతున్న వేళ అందరికి శుభం కలగాలని కోరుకున్నారు.

అభివృద్ధిలో ఆదర్శంగా అమీన్‌పూర్ మున్సిపాలిటీ

-ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

అమీన్‌పూర్, డిసెంబర్31 ప్రభాతవార్త: అమీన్‌పూర్ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నామని పటాన్‌చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి తెలిపారు. శనివారం సాయంత్రం అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని నవ్య చౌరస్తా నుండి మున్సిపల్ కార్యాలయం వరకు 65 లక్షల రూపాయల హెచ్ఎండీఏ నిధులతో ఏర్పాటు చేసిన 108 వీధి దీపాలను మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డితో కలిసి ఎమ్మెల్యే జీఎంఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సి పల్ పరిధిలో మౌలిక వసతుల కల్పనకు పెద్దఎత్తు నిధులు కేటాయించినట్లు తెలిపారు. ప్రధానంగా అంతర్గత రహదారుల నిర్మాణానికి ప్రథమ ప్రాధా న్యత ఇస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



స్ట్రీట్ లైట్లను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

ఆటోను ఢీకొట్టిన కారు..

ఒకరికి తీవ్ర గాయాలు

కొల్చారం, డిసెంబర్ 31 ప్రభాతవార్త:

అతివేగంతో నిర్లక్ష్యంగా నడపడంతో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కొల్చారంలో గ్రామంలోని మెదక్–హైదరా బాద్ ప్రధాన రహదారిపై పాత బస్టాండ్ వద్ద హైదరాబాద్ బోడుప్పల్ నుండి ఏడుపాయలకు వెళుతున్న స్విఫ్ట్ కారు డ్రైవర్ అజాగ్రత్తతో అతివేగంతో నడు పూతూ ఆటోను ఢీకొట్టాడు. ప్రమాదంలో ఆటో డ్రైవర్, వరిగుంతం గ్రామానికి చెందిన గౌస్‌ఖాన్‌కు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని మెదక్ ఏరియా సుపత్రికి తరలించి చికిత్స నిర్వహిస్తున్నారు. వివరాలు తెలియాల్సి ఉంది.

ఆటోను ఢీకొట్టిన స్విఫ్ట్ కారు

అర్హులంతా దరఖాస్తు చేసుకోవాలి

జ్యోతి యాదగిరిగౌడ్

ఉచితంగా ఇంటింటికి దరఖాస్తులు పంపిణి చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ఎ.జ్యోతియాదగిరిగౌడ్,చిత్రంలో సాయి కిరణ్, లక్ష్మణ్

హైదరాబాద్, డిసెంబరు 31 ప్రభాతవార్త : ప్రజాపాలన కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు ఎ.జ్యోతి లక్పతి యాదగిరిగౌడ్ అన్నారు. ఆదివారం నల్లకుంటలో యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సాయి కిరణ్, నల్లకుంట డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్‌తో కలిసి ఇంటింటికి వెళ్లి ఉచితంగా దరఖాస్తులు అందించారు. ఈ సందర్భంగా జ్యోతి లక్పతి యాదగిరిగౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభయ హస్తం ఆరు గ్యారెంటీల హామీలను అర్హులైన స్థానికులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఆరోగ్యశ్రీ రెండు లక్షల నుంచి 10 లక్షల వరకు, మహాలక్ష్మి రూ.2500, 500కే గ్యాస్ సిలిండర్, గృహ జ్యోతి, అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకునేవారు ఆధార్, రేషన్‌కార్డు జిరాక్స్ ప్రతులతో పాటు ఇంటి యజమాని పాస్‌పోర్టు సైజు ఫోటో ఉంటే సరిపోతుందని వివరించారు. దరఖాస్తు చేసుకున్న వారికి ఇచ్చే రశీదును జాగ్రత్తగా భద్రపరచుకోవాలని సూచించారు. ఆధార్ సవరణలు అవసరం లేదని, ప్రస్తుతం ఉన్న కార్డు జిరాక్స్ మాత్రమే జతపర్చాలని చెప్పారు. అర్హత ఉండి పెన్షన్ రాని వారు చేయూత పథకం కింద దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఏదైనా అనుమానం ఉంటే కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్కుల్లో సంప్రదించాలన్నారు.

49వ అంతర్ జిల్లా కబడ్డీ పోటీలకు జూనియర్ బాలురు, బాలికల జట్ల ఎంపికలు

నిజాంపేట్, డిసెంబర్ 31, ప్రభాతవార్త : మేడ్చల్ మల్కాజగిరి జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఆదేశాల మేరకు మేడ్చల్ మల్కాజగిరి జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జూనియర్ బాలుర బాలికలకు మేడ్చల్ మల్కాజగిరి జిల్లా జట్లకు ఎంపికలు, కాసాని కబడ్డీ అకాడమీ బామపల్లి నందు జరుగుతాయని మేడ్చల్ మల్కాజగిరి జిల్లా కబడ్డీ అసోసియేషన్ సెక్రటరీ కాసాని వీరేష్ ముదిరాజ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎంపిక పోటీలలో పాల్గొనదలచిన వారు బాలురు 70 కేజీలు, బాలికలు 65 కేజీలలోపు, 20 సంతవ్సరాలలోపు (05.02.2004) తరువాత పుట్టినవాళ్ళు తమ ఆధార్ కార్డుతో 07.01.2024వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు హాజరు కావాలని తెలిపారు. మరిన్ని వివరాలకు షకీల్ ఫోన్ నంబర్ - 7396749998 సంప్రదించ గలరని తెలిపారు. ఎంపికైనటువంటి మేడ్చల్ మల్కాజగిరి జిల్లా జూనియర్ బాలుర, బాలికల జట్టు సిద్దిపేట జిల్లా గజ్వేల్ ఐసిసి గ్రౌండ్, హౌసింగ్ బోర్డ్ కాలనీ 11.01.2024 నుండి 14.01.2024ల మధ్య నిర్వహించే 49వ అంతర్ జిల్లా కబడ్డీ పోటీలలో ప్రాతినధ్యం వహిస్తారని తెలిపారు. మేడ్చల్ మల్కాజగిరి జిల్లాకు చెందిన జూనియర్ బాలురు, బాలికలు ఈ ఎంపిక పోటీలలో పాల్గొని, తమ ప్రతిభని కనబరిచి 49వ అంతర్ జిల్లా కబడ్డీ పోటీలలో పాల్గొని మేడ్చల్ జిల్లాకు ప్రఖ్యాతి తీసుకురావాలని కాసాని వీరేష్ ముదిరాజ్ కోరారు.

ఘనంగా కూకట్‌పల్లి అయ్యప్ప దేవాలయంలో వార్షికోత్సవం

అఖిల భారత అయ్యప్ప సేవా సమితి ప్రధాన కార్యదర్శి రంగుడు స్వామి ఆధ్వర్యంలో పడిపూజ కార్యక్రమాలు

కెపిహెచ్‌బి కాలనీ, డిసెంబర్ 31, ప్రభాతవార్త : కూకట్‌పల్లి వివేకానందనగర్ శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం 32వ వార్షిక మహోత్సవ కార్యక్రమాలు దేవాలయ కమిటీ చైర్మన్, గురుస్వామి వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా శనివారం ఉదయం లక్ష్మీ గణపతి హోమం, గోమాత పూజ, 108 కలశముల పూజ, అన్నదానం, సాయంత్రం అయ్యప్ప స్వామి వారి ఊరేగింపుతో కూకట్‌పల్లి ఆధ్మాత్మికమయంగా మారింది. అలాగే ఆదివారం ఉదయం లక్ష్మీ గణపతి హోమం, అరాట్ మహోత్సవం, 18 కలశముల పడిపూజ కార్యక్రమం మాన్యశ్రీ అరుణ్ గురుస్వామి, యోగేశ్వరశర్మలచే వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ అయ్యప్పస్వామి వార్షిక ఉత్సవాలతో కూకట్‌పల్లి ఐక్యతకు మారుపేరని మరోమారు ఋజువైందని అన్నారు. ఉత్సవాలకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఆలయ ప్రాంగణం అయ్యప్ప స్వాముల శరణుఘోషతో మారుమ్రోగింది. ఈ ఉత్సవాల్లో అయ్యప్ప స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కొత్త సంవత్సరంలో అందరికీ మంచి జరగాలి

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కెపిహెచ్‌బి కాలనీ, డిసెంబర్ 31, ప్రభాతవార్త : కొత్త సంవత్సరం 2024లో కూకట్‌పల్లి నియోజకవర్గం ప్రజలందరికీ మంచి జరగాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆకాంక్షించారు. 2024 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నియోజకవర్గ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరూ కొత్త సంవత్సరంలో తాము తీసుకున్న నిర్ణయాలతో ఉన్నత శిఖరాలకు చేరాలని ఆకాంక్షించారు. విద్యార్థులు పరీక్షలకు సన్నద్ధమై జీవితంలో మంచి లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు వెళ్ళాలని తల్లిదండ్రులు కూడా పిల్లలకు సున్నితంగా వివరిస్తూ ఉండాలని తెలిపారు. ఈ కొత్త సంవత్సరంలో ప్రతి ఒక్కరూ కూడా జీవితంలో ముందుకు వెళ్ళడానికి తాము నిర్దేశించుకున్న ప్రణాళికతో విజయ తీరాలకు చేరాలని ఆకాంక్షించారు.

క్రీడాకారులను ప్రోత్సహించేందుకు కృషి చేస్తాం : జంపనప్రతాప్

బోయిన్‌పల్లి ప్లే గ్రౌండ్‌లో క్రికెట్ పోటీలను ప్రారంభించిన జంపనప్రతాప్

కంటోన్మెంట్, డిసెంబర్ 31 ప్రభాతవార్త: క్రీడాకారులు అన్ని రంగాల్లో రాణించేందుకు కంటోన్మెంట్ స్పోర్ట్స్ అసోసియేషన్ అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తుందని అసోసియేషన్ చైర్మన్, బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ తెలిపారు. ఆదివారం బోయిన్‌పల్లిలోని ఎస్.సి.బి.ప్లే గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన క్రికెట్, అండర్ -22 టెన్నిస్ బాల్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జంపన మాట్లాడుతూ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు కంటోన్మెంట్ స్పోర్ట్స్ అసోసియేషన్ అన్ని విధాలా సహకరిస్తుందన్నారు. ప్రథమ జట్టు విజేతలకు 10 వేలు, ద్వితీయ జట్టుకు 7 వేల నగదు అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బోయిన్‌పల్లి వి.ఆర్. ఆసుపత్రి ఎండి నంద కిషోర్, నాయకులు షకీబ్, షరీఫ్, సయ్యద్ షిరాజ్, అర్షద్, ఫిరోజ్ ఖాన్, గబ్బర్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు

నిజాంపేట్, డిసెంబర్ 31, ప్రభాతవార్త : సచివాలయంలో రాష్ట్ర తెలంగాణ ఐటిశాఖ మంత్రి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇంచార్జీ శ్రీధర్‌బాబును ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కోలన్ హనుమంత్‌రెడ్డి, కోలన్ శ్రీనివాస్ రెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పోరేషన్ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్‌రెడ్డిలతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహిస్తున్న 6గ్యారెంటీలు, రాబోయే పార్లమెంట్ ఎలక్షన్లకు సంబంధించిన విషయాలపై, అదేవిధంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు.

వాహన చోదకులు మద్యం సేవించి వాహనాలు నడపితే సహించేది లేదు

ట్రాఫిక్ సిఐ మధు

వాహన దారులకు కౌన్సిలింగ్ ఇస్తున్న తిరుమలగిరి ట్రాఫిక్ పోలీసులు

కంటోన్మెంట్, డిసెంబర్ 31 ప్రభాతవార్త: వాహన దారులు రోడ్డు భద్రతా సూత్రాలను తప్పని సరిగా పాటించాలని తిరుమలగిరి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ మధు బాబు తెలిపారు. ఆదివారం తిరుమలగిరి పోలీస్‌స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ వాహన దారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుమలగిరి ట్రాఫిక్ సిఐ మధుబాబు మాట్లాడుతూ వాహన దారులు మద్యం సేవించి వాహనాలు నడుప కూడదని సూచించారు. అదే విధంగా ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించాలని, సెల్‌ఫోన్, త్రిబుల్ డ్రైవింగ్ చేయకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

మహాపడి పూజల్లో పాల్గొన్న అయ్యప్పస్వాములు

అప్జల్‌గంజ్, డిసెంబర్ 31ప్రభాతవార్త: జాంబాగ్ పూల మార్కెట్‌లో జరిగిన అయ్యప్ప స్వామి 18వ మహా పడి పూజను భక్తి శ్రద్ధల మధ్య నిర్వహించారు. మహా పడి పూజలో తెలంగాణ భజరంగ్ సేనా అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మన్‌రావుగుప్త పాల్గొన్ని పూజలు చేశారు. ఈ పూజ కార్యక్రమంలో నవీన్‌గురుస్వామి ఆద్వర్యంలో అయ్యప్పస్వామి మహాపడి పూజలు చేశారు. ఈకార్యక్రమంలో రాఘవ, రాజారాంస్వామి, శేఖర్‌స్వామి, శ్రీకాంత్‌స్వామి, జితీన్‌స్వామి పాల్గొన్నారు. భక్తులకు అన్నదానం చేశారు.

గాంధీనగర్‌లో భక్తిశ్రద్ధలతో అయ్యప్పస్వామి మహాపడిపూజోత్సవం

చిక్కడపల్లి, డిసెంబరు 31 ప్రభాతవార్త: గాంధీనగర్ డివిజన్‌లోని వాల్మీకినగర్‌లో సుక్క యాదగిరి గురుస్వామి ఆధ్వర్యంలో స్వామి శరణం అయ్యప్ప స్వామివారి పడిపూజా మహోత్సవ కార్యక్రమం ఆదివారం నేత్రపర్వంగా సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా బిజెవైఎం పూర్వ జిల్లా అధ్యక్షుడు ఎ.వినయకుమార్ హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా అభిషేక పంచామృత అభిషేకం, భక్తులకు తీర్థప్రసాదాలను అందించారు. కార్యక్రమంలో బిజెపి నేతలు విఎస్టీ.రాజు, బండారు భరత్‌స్వామి, నర్సింహా, సాయికుమార్, ఆనంద్‌రావు, సిహెచ్.యాదగిరి, సంతోష్(గురుస్వామి), తులసి తదితరులు పాల్గొన్నారు.

అయోధ్య రామజన్మభూమి ట్రస్ట్ ఆధ్వర్యంలో కరసేవకులకు సత్కారం

కరసేవకులను సత్కరిస్తున్న అయోధ్య రామజన్మభూమి ట్రస్ట్ తీర్థ ప్రతినిధులు, కార్పోరేటర్ రచనశ్రీ

ముషీరాబాద్, డిసెంబర్ 31, ప్రభాతవార్త: అయోధ్య రామమందిరం కోసం 1990లో జరిగిన కరసేవలో పాల్గొన్న కరసేవకులను అయోధ్య రామజన్మభూమి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఆదివారం కవాడిగూడలో అయోధ్య రామజన్మభూమి ట్రస్ట్ తీర్థ దోమలగూడ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ బౌద్ధిక్ ప్రముఖ్ క్షీర సాగర్‌శివాజీ, కస్తూరి రంగన్, కవాడిగూడ కార్పోరేటర్ రచనశ్రీ పాల్గొని కరసేవకులను సత్కరించారు. అయోధ్యలో రామమందిరం పూర్తి అయిన నేపథ్యంలో ఈ సత్కార కార్యక్రమం చేపట్టినట్లు వారు తెలిపారు. జనవరి 22 వ తేదీన అయోధ్యలో శ్రీరామ్‌లాలా విగ్రహ ప్రతిష్టాపన జరుగుతున్న నేపథ్యంలో దేశవ్యాప్తంగా దీపావళి జరుపుకోవాలని వారు సూచించారు. ప్రతి ఇంటి ముందు ఐదు దీపాలు వెలిగించి, రాముని చిత్ర పటానికి పూజలు నిర్వహించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు వై.శ్రీనివాస్, జి.ప్రేమ్ కుమార్, పాస్‌పోర్ట్ శ్రీనివాస్, శంకర్, ఏ.ప్రభాకర్‌గంగపుత్ర, శ్రీనివాస్ ముదిరాజ్, శివరాజ్‌లు పాల్గొన్నారు.

దోపిడీలకు పాల్పడిన నిందితుడి అరెస్టు

పేట్ బషీరాబాద్, డిసెంబర్ 31, ప్రభాతవార్త :డిసెంబర్ 15వ, 17వ తేదీలలో జరిగినటువంటి దోపిడీలపై ప్రత్యేక నిఘా పెట్టారు పోలీసుల. ఆదివారం మధ్యాహ్నం సుమారు 3గంటల ప్రాంతంలో సుచిత్ర సిగ్నల్స్ దగ్గర మఫ్టీలో ఉన్న పోలీసులు నిందితుడికోసం గాలిస్తున్నారు. అదే ప్రాంతంలో అనుమానస్పదంగా కనిపించిన ఎండీ అబ్బాస్‌ను పట్టుకుని దోపిడీల గురించి విచారించగా తాను దోపిడీలు చేసినట్లు నేరం ఒప్పుకున్నాడు. ఈ మేరకు నేరస్థుడిని అందుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుండి ఒక మొబైల్ ఫోన్, మూడు వందల రూపాయలను రికవరీ చేసి రిమాండ్ తరలించారు.

ఎల్ ఎన్ నగర్ మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ మృతి

సంజీవరెడ్డి నగర్, డిసెంబర్ 31, ప్రభాతవార్త : యూసుఫ్‌గూడ డివిజన్ లక్ష్మీనరసింహా నగర్ మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరి ఈశ్వర్‌రావు ఆదివారం మృతి చెందారు. గత కొంతకాలంగా ఈయన ఆస్వస్థతకు లోనై ఉన్నారు. ఈశ్వర్‌రావుకు నలుగురు మగపిల్లలు, ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. కాగా సోమవారం ఉదయం పంజాగుట్ట శ్మశానవాటికలో ఆయన అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుమారుడు దాసరి వేణుగోపాల్ తెలియజేశారు. ఈశ్వర్‌రావు ఎల్ ఎన్ నగర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా విధులు నిర్వహించి బస్తీ అభివృద్ధికి విశేషకృషి చేశారు. అంతేకాకుండా బంజారాహిల్స్ పోలీసు స్టేషన్ మైత్రీ కమిటీ సభ్యులుగా కొంతకాలం కొనసాగారు. యూసుఫ్‌గూడ ప్రభత్వ పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టారు.

సూర్యానగర్‌లో నూతన సంవత్సర సంబురాలు

చిక్కడపల్లి, డిసెంబరు 31 ప్రభాతవార్త: బాగ్‌లింగంపల్లిలోని సూర్యానగర్‌లో సర్వోదయ కాలనీ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం సందర్భంగా ఆదివారం సంబురాలు జరుపుకున్నారు. న్యూ ప్రగతి ట్యుటోరియల్స్‌చే నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వర లక్ష్మి, ఉపాధ్యాయులు భాగ్య, భాగ్యలక్ష్మి, గణేష్, రోహిణి, సర్వోదయ కాలనీ, సుమన్, శేఖర్, మధు, ప్రతీక్, తదితరులు పాల్గొన్నారు.

సమాజ సేవలో ఆర్యవైశ్యులు: అమరవాది లక్ష్మినారాయణ గుప్తా

పదవీ ప్రమాణం చేస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు

తార్నాక, డిసెంబర్ 31 ప్రభాతవార్త: ఆర్యవైశ్యులతో పాటు సమాజ హితం కోసం ఆర్యవైశ్యులు ఎన్నో కార్యక్రమాలను చేపడుతున్నారని తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మినారాయణ గుప్త పేర్కొన్నారు. లాలాపేట్ ఆర్యవైశ్యసంఘం నూతన కమిటీ పదవీ ప్రమాణ స్వీకారోత్సవం ఆదివారం లాలాపేట్‌లోని నఫీజ్ గార్డెన్‌లో ఘనంగా నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షులుగా మడిపడిగ శ్రీనివాస్ గుప్త, ప్రధాన కార్యదర్శిగా పందిరి సాంబశివరావు, కోషాదికారిగా యెనిశెట్టి భాస్కర్‌లతో పాటు నూతన కమిటీ సభ్యులు పదవీభాద్యతలను స్వీకరించారు. అనంతరం నూతన సంవత్సర కేలండర్‌ను వారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు అమరవాది లక్ష్మిణారాయణ గుప్త హాజరై నూతన కమిటీని అభినందించి మాట్లాడుతూ సమాజ సేవలో ఆర్యవైశ్యులు ముందు వరుసలో ఉంటారని చెప్పారు. అనంతరం తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు నేతిరాములు గుప్త, నూతన అధ్యక్షుడు మడిపడిగ శ్రీనివాస్ మాట్లాడుతూ తమ సంఘం 31సంవత్సరాలుగా పేద ప్రజలకు, కులస్థులకు సేవందిస్తుందన్నారు. ఆధ్యాత్మికంగా ఎన్నో కార్యక్రమాలను చేపడుతున్నామని చెప్పారు. వాసవీ ఆమ్మవారి దేవాలయాన్ని నిర్మించబోతున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా వారు వికలాంగులకు ట్రైసైకిళ్లను, పారుశుద్యకార్మికులకు చీరెలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మర్యాల జగదీశ్వర గుప్త, యెనిశెట్టి కృష్ణగుప్త, ఎలగందుల లక్ష్మణ్ రావు, ఇంగు వెంకటేశం గుప్త, విబిజి పౌండేషన్ చైర్మన్ మడిపడిగ రాము గుప్త, మహిళా విభాగం అధ్యక్షులు యెనిశెట్టి శ్రీదేవి గుప్త, ప్రధాన కార్యదర్శి ఉప్పల లక్ష్మిగుప్త, కోషాదికారి తోడుపునూరి స్వాతి గుప్త, ప్రోగ్రాం చైర్మన్ యెనిశెట్టి సూర్యనారాయణ గుప్త, కార్యవర్గ సభ్యులు సముద్రాల శ్రీనివాస్, శ్రీరాం సత్యనారాయణ(బండల)తో పాటు పలువురు పాల్గొన్నారు.

ఇందిర ఆర్ట్స్ సినీ గానలహరీ

చిక్కడపల్లి, డిసెంబరు 31 ప్రభాతవార్త: ఇందిర ఆర్ట్స్ ఫౌండేషన్ నిర్వహణలో చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో 'మల్లెపూల మారానికి బంతిపూల పారాణి' పేరుతో సినీ గానలహరి కార్యక్రమం ఆరు గంగటల పాటు సాగింది. ప్రధాన గాయనీ ఇందిర సహా గాయనీ గాయకులు సురేశ్, ఆనందరెడ్డి, శ్రుతి, జ్యోతి, వైష్ణవి తదితరులతో కలిసి తెలుగు, హిందీ చిత్రగీతాలాపన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభా కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా నిర్మాత, నటులు శ్రీనివాస్‌రావు, సినీనటుడు గౌతమ్‌రాజు మాట్లాడుతూ ఇందిర స్వయంగా గాయనీ అయినా తోటి గాయనీ గాయకులకు ప్రోత్సహించడం కోసం సంస్థను స్థాపించడం అభినందనీయమన్నారు. సంస్థ ప్రధాన కార్యదర్శి అల్లూరి విల్సన్ నివేదిక సమర్పించారు.

పాతబస్తీ అన్ని రంగాలలోను అభివృద్ధి సాధించాలి

ఎమ్మెల్యే మహ్మద్ ముబీన్

కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మహ్మద్ ముబీన్, కార్పొరేటర్ మహ్మద్ సలీం

చార్మినార్, డిసెంబరు 31 ప్రభాతవార్త : ప్రజలు ఆరోగ్యం పట్ల ఎంతో జాగ్రత్తగా ఉండాలని బహదూర్‌పుర నియోజకవర్గం ఎమ్మెల్యే మహ్మద్ ముబీన్ అన్నారు. పాతబస్తీ షంషేర్‌జంగ్ వెస్ట్రన్ న్యూరో ఆసుపత్రిలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహ్మద్ ముబీన్ మాట్లాడుతూ పాతనగరం కొత్త నగరంతో సమానంగా అన్ని రంగాలలోను మరింత అభివృద్ధి చెందవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఎంఐఎం కార్పొరేటర్ మహ్మద్ సలీంతో పాటు ఆసుపత్రికి చెందిన వైద్యులు పాల్గొన్నారు.

నూతన సంవత్సరం సందర్భంగా అనాథలకు దుప్పట్లు, ఆహార ప్యాకెట్లు అందజేసిన జెఎస్ఆర్ ఎఆర్‌సి అట్రోమ్ ఫ్లాట్స్ ఓనర్స్ పిడబ్ల్యూఎంసి గ్లోబల్ ప్రెసిడెంట్ కె.సురేందర్

సావిత్రిబాయ్‌పూలే జన్మదినోత్సవాన్ని 'మహిళా టీచర్స్‌డే'గా గుర్తించి ప్రభుత్వం నిర్వహించాలి

జాతీయ ఎంబిసి సంఘాల సమితి కన్వీనర్ కొండూరు సత్యనారాయణ

చిక్కడపల్లి, డిసెంబరు 31 ప్రభాతవార్త: భారతదేశ చరిత్రలోనే తొలి మహిళా ఉపాధ్యాయురాలైన సావిత్రిబాయ్‌పూలే జన్మదినోత్సవాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం 'మహిళా టీచర్స్ డే'గా గుర్తించి ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని జాతీయ ఎంబిసి సంఘాల సమితి కన్వీనర్ కొండూరు సత్యనారాయణ రాష్ట్రముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈమేరకు ఆదివారం సిఎం రేవంత్‌రెడ్డికి, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు లేఖలు రాశారు. మహాత్మజ్యోతిరావు పూలేతో కలిసి ఎంతో అనాధలైన వితంతు మహిళలకు వివాహాలు చేశారనని, వివక్షతకు గురైన స్త్రీలను చేరదీసి ఆశ్రయం నడిపిన వీర వనిత సావిత్రిబాయి జన్మదినోత్సవం అయిన జనవరి 3న 193వ జయంతి కార్యక్రమాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించేందుకు పూర్తి సహకారం అందించాలని కోరారు. తెలంగాణ స్వరాష్ట్ర సాధన అనంతరం ఎంతో మంది పోరాటయోధులకు, తగిన గౌరవం, గుర్తింపు నిచ్చి అనేక మంది జయంతులను గత ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిందని, అదే సంప్రదాయాన్ని కొనసాగించాలని సూచించారు. దేశ చరిత్రలోనే తొలి మహిళా ఉపాధ్యాయురాలైన సావిత్రిబాయి పూలే జన్మదినోత్సవాన్ని అధికారికంగా జరిపేవిధంగా ప్రభుత్వం అడుగులు వేయాలని, ప్రతి జిల్లా కేంద్రంలో మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించాలని విజ్ఞప్తి చేశారు.

ఔట్‌సోర్సింగ్ కార్మికులకూ 5లోపు జీతాలు ఇవ్వాలి

నార్సింగి, డిసెంబర్ 31 ప్రభాతవార్త : రాష్ట్రంలో పని చేస్తున్న లక్షలాది మంది డెయిలీవైజ్ ఎన్ఎంఆర్, ఔట్ సోర్సింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగులకు కూడా 5.వ,తేదీలోపు జీతాలు ఇవ్వాలని తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ హైదరాబాద్ కార్యదర్శి మహ్మద్ ఫారుఖ్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఇటీవల రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ఉద్యోగస్థులందరికి ప్రతీనెల 5.వ,తేదీ లోపు జీతాలు ఇస్తామని ప్రకటించడం సంతోషదాయకమన్నారు. ఉద్యోగులం నెలంతా పని చేసి ఒకటో తేదీన జీతం పడుతుందన్న ఆశతో ఉంటామని తెలిపారు. గత పాలకులు ప్రభుత్వ ఉద్యోగులకే జీతాలు ఆలస్యంగా ఇచ్చే వారని, ఇక మాలాంటి ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగుల మొరను పట్టించుకోలేదన్నారు. నెలంతా పని చేసినా ఎప్పుడు జీతాలు ఇస్తారో అని మేమంతా బిక్కుబిక్కుంటూ ఎదరి చూసే వారమన్నారు. లక్షలాది మంది కార్మికులు, ఉద్యోగులు జీతాలు సవ్యంగా రాకపోవడంతో ఇంటి అద్దెలు చెల్లించలేక, కిరణా సరుకుల బిల్లులు చెల్లించలేక నరకయాతన పడ్డారన్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పడిన తరువాత పరిస్థితిలో చాలా మార్పు కనిపిస్తుందని, ప్రభుత్వ ఉద్యోగులతో పాటు మాపై కూడా కరుణ కురిపించాలని ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ శాఖలలో పని చేస్తున్న ఉద్యోగులు, కార్మికులమంతా కోరుకుంటున్నామని ఫారుఖ్ తెలిపారు.

పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్లో ఘనంగా వార్షిక క్రీడోత్సవం

వార్షిక క్రీడోత్సవ వేడుకల్లో పాల్గొన్న జాతీయ క్రీడాకారుడు కిరణ్ రెడ్డి,డా.శ్రీనివాసరావు తదితరులు

నాచారం, డిసెంబర్ 31 ప్రభాతవార్త: పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్లో వార్షిక క్రీడా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకలకు విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎంతో ఉత్సహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బ్రెజిల్ డ్యాన్స్, కరాటే, బటర్‌ఫ్లై రేస్, డంబ్ బెల్ డ్రిల్, మషాల్ రన్‌తో పాటు పలు ప్రదర్శనల ద్వార వారి నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ఈ వేడుకలకు మాజీ జాతీయ వాలిబాల్ క్రీడాకారుడు, క్రికెట్ అండ్ పిట్నెస్ నేషనల్ అకాడమి వ్యవస్థాపకుడు కిరణ్ రెడ్డి, అకాడమ ఆఫ్ అగ్రికల్చర్ రీసర్చ్ మేనేజ్‌మెంట్ డైరెక్టర్ డా. సిహెచ్.శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాన్ని ఎప్పటికి వదులుకోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ అన్నపూర్ణ కోడూరు, డైరెక్టర్ అనురాధ సూరపరాజు, హైకోర్టు న్యాయవాది ఎస్.వి.ఎస్.కిషోర్ కుమార్ పాల్గొన్నారు.

సావిత్రిబాయ్ పూలే జయంతి సభను విజయవంతం చేయండి

బీసీ సంక్షేమ సంఘం
జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్

సావిత్రిబాయ్ పూలే జయంతి ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరిస్తున్న జాజుల శ్రీనివాసగౌడ్, మణిమంజరి తదితరులు

ముషీరాబాద్, డిసెంబర్ 31, ప్రభాతవార్త: జనవరి 3న రవీంద్రభారతిలో జరగబోయే సావి

అస్సాం సిఎం హిమాంత్‌ను తక్షణమే అరెస్టు చేయాలి

వడ్లమూరి డిమాండ్

సమావేశంలో మాట్లాడుతున్న వడ్లమూరి కృష్ణస్వరూప్

సైఫాబాద్, డిసెంబరు 31 ప్రభాతవార్త: సూద్రులు, దళిత బహుజనులపై అవమానకరంగా వ్యాఖ్యలు చేసిన అస్సాం ముఖ్యమం త్రి హిమంత్‌బిసా వ్శర్మపైన కఠినంగా చర్యలు తీసుకోవాలని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు, సుప్రీంకోర్టు న్యాయవాది వడ్లమూరి కృష్ణస్వరూప్ ప్రధాని నరేంద్రమోదీని డిమాండ్ చేశారు. ఆర్య, బ్రాహ్మణ, క్షత్రియ, ఆర్య వైశ్యలు మూడు వర్ణాలకు సేవలు చేయడానికే సూద్రులను బ్రహ్మ పుట్టించారని, సూద్రులు మూడు వర్ణాలకు బానిసలుగా ఉండాలనే సనాతన ధర్మం మార్గంలో బిజెపి సర్కార్ పనిచేస్తున్నదని ఆరోపించారు. ఆదివారం పార్టీ జాతీయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కుల విచ్ఛన్నం, కుల ద్వేషం, దురహంకారంతో రాజ్యాంగ నిబంధనలకు వ్యతిరేకంగా మాట్లాడిన అస్సాం ముఖ్యమంత్రిపైన తక్షణమే కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షాను డిమాండ్ చేశారు. సిఎం చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండిస్తూ, సూద్రులకు, దళిత బహుజనులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. హిమంత్‌బిశ్వశర్మ ప్రకటనలకు బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌లోని ఎస్సీ, ఎస్టీ, బిసిలు నేతలు బయటకు వచ్చి ఇప్పటికైనా పరివర్తన చెందాలని సూచించారు. ఈ దేశ భూమిపుత్ర సామాజిక పరివర్తకులు, మహనీయులు డా.బి.ఆర్.అంబేద్కర్, మహాత్మా జ్యోతి భాపూలే గౌతమబుద్ధిని మార్గంలో పయనించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఇటీకాల గణేష్, పెండ్యాల సుచంద్రరావు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ఇజ్రాయిల్ సాగిస్తున్న మారణకాండను
ప్రతిఘటించేందుకు మానవ సమాజం బాసటగా నిలవాలి

సైఫాబాద్, డిసెంబరు 31 ప్రభాతవార్త: పాలస్తీనాపై ఇజ్రాయిల్ సాగిస్తున్న దుర్మార్గమైన మారణకాండను ప్రతిఘటించేందుకు మానవ సమాజం బాసటగా నిలవాలని పలువురు వక్తలు విజ్ఞప్తి చేశారు. పాలస్తీనాపై ఇజ్రాయిల్ చేస్తున్న దురాక్రమణలను, దమనకాండను ఖండిస్తూ పాలస్తీనాకు అండగా నిలవాలని వక్తలు కోరారు. ఆల్ ఇండియా ప్రొగ్రెసివ్ ఫోరం తెలంగాణ రాష్ట్ర సమన్వయ కమిటి ఆధ్వర్యంలో ఎఐటియుసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సభలో పాలస్తీనా స్వేచ్ఛా కోసం గళమెత్తుదాం, వ్యాసాల సంకల్పన పుస్తకాన్ని ఎఐటియుసి మాజీ కార్యదర్శి డా.బి.వి.విజయలక్ష్మి, వీక్షణం సంపాదకులు ఎన్.వేణుగోపాల్, మర్ల సోమసుందర్, కవి, రచయిత స్కైబాబు, అన్వర్‌పాషా ఆవిష్కరించారు. ఎన్.వేణుగోపాల్ ప్రసంగిస్తూ పాలస్తీనాపై దుర్మార్గంగా మారణకాండా జరుపుతున్నా ప్రపంచమంతా మౌనంగా ఉండటం బాధకరంగా ఉందన్నారు. పాలస్తీనాపై ఒక జాతి చేస్తున్న హింస కాదని న్యాయా, న్యాయాల మధ్య పోరాట మని చెప్పారు. చరిత్రను తెలుసుకోవడానికి పాలస్తీనా పుస్తకంగా ఉపయోగపడుతుందన్నారు. అమెరికా పెద్దన్నల అండతోనే ఇజ్రాయిల్ పాలస్తీనాపై దాడులకు, యుద్ధానికి తెగబడుతున్నదని ఆరోపించారు. స్కైబాబు మాట్లాడుతూ సోషలిజం, కమ్యూనిజం సమాజం కోసం కలలు గంటున్న క్రమంలో 21వ శతాబ్దంలో ఇజ్రాయిల్ వేటాడుతూ, వెంటాడుతూ పాలస్తీనా ప్రజలను చంపుతున్నదని ఆరోపించారు. ఈ మారణకాండను ఆపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫోరం కన్వీనర్ సత్యప్రసాద్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ స భ్యుడు వి.ఎస్.బోస్ పాల్గొన్నారు.

పవిత్రమైన ప్రజా సమాజసేవకు నిదర్శనం వైద్యులు

వైద్యశ్రీ అవార్డు గ్రహీతలతో వకుకాభరణం కృష్ణమోహన్‌రావు, దైవజ్ఞశర్మ, మల్లికార్జునరావు, రాఘం తదితర అతిథులు

రవీంద్రభారతి, డిసెంబరు 31 ప్రభాతవార్త : సమాజంలో నివశిస్తున్న ప్రజలు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఆనందోత్సాహాలతో తమ జీవితాలను గడిపేందుకు వివిధ కారణాల దృష్ట్యా అనారోగ్యాలకుగురై ఎన్నో ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న రోగులకు తమ బాధ్యతగా అద్భుత వైద్యసేవలందిస్తూ ఆరోగ్య సమాజంగా తీర్చిదిద్దడానికి అహర్నిశలు సమాజసేవలు చేస్తున్న పవిత్రమైన వైద్యవృత్తిని సాగిస్తూ ప్రజా సమాజసేవకే అంకితమవుతున్న వైద్యల సేవలు ఎనలేనివి అనితరసాధ్యమైనవని, ఆలాంటి సేవలందిస్తున్న వైద్యుడే నారాయణుడుతో సమానమని, వారిని వైద్యశ్రీ అవార్డుతో సత్కరిస్తున్న సంస్థల వ్యవస్థాపక అధ్యక్షుడు ఎ.మల్లికార్జున రావును, కార్యవర్గాన్ని అభినందించారు. మెగాసిటీ నవకళావేదిక సంస్థల 24వ వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకొని సంస్థ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో సరస్వతీ ఉపాసకుడు దైవజ్ఞశర్మ సభాధ్యక్షతన జరిగిన వైద్యశ్రీ అవార్డుల ప్రదానోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, విశిష్ట అతిథులు డా. అశిష్ చౌహాన్, కంజర్ల ఈశ్వర్‌చారి, సంస్థల వ్యవస్థాపక అధ్యక్షుడు అంకెనపల్లి మల్లికార్జునరావు, కార్యనిర్వాహక కార్యదర్శులు రాఘన, సాయినాథ్, సాయికుమార్ తదితరులతో కలిసి వైద్యరంగంలో ఆరోగ్యసమస్యలతో బాధపడుతున్న సమాజంలోని ప్రజలకు విశిష్ట వైద్యసేవలందిస్తున్న ప్రముఖ వైద్యులు పాతికమందిని ఘనంగా సత్కరించి వైద్యశ్రీ అవార్డులను ప్రదానంచేసి శుభాభినందనలు అందజేశారు.

సాంకేతిక రంగంపై అనేక కథనాలు

అవార్డు అందుకుంటున్న ముద్దం స్వామి

హైదరాబాద్, డిసెంబరు 31 ప్రభాతవార్త: డిజిటల్ మీడియ జర్నలిజంలో ప్రభావితం చూపిస్తున్న స్వామి ముద్దంకు అరుదైన గౌరవం దక్కింది. ప్రతిష్టాత్మకమైన సైబా సౌత్ ఇండియా ఇన్‌ఫ్లుయెన్సర్స్-2023 అవార్డును అందుకున్నారు. నగరంలోని ఒక హోటల్‌లో జరిగిన ఈ అవార్డుల కార్యక్రమంలో నిర్వాహకులు స్వామి ముద్దంకు అవార్డు ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ తనకు ఈ గౌరవాన్ని అందించిన సైబా నిర్వహకులకు కృతజ్ఞతలు తెలిపారు. సాంకేతిక రంగంలో పాత్రికేయ సమగ్రత కోసం అత్యున్నత ప్రమాణాలను నిలబెట్టడానికి తన నిబద్ధతను ఈ సందర్భంగా తెలియజేశారు. డిజిటల్ మీడియా తరువాత వచ్చే మెటావర్స్ మీడియా మానవాళిపై ఏలాంటి ప్రభావం చూపనుందో ఆయన వివరించారు. మానవాళిపై ప్రభావితం చేస్తున్న సాంకేతిక రంగంపై అనేక కథాలు రాస్తున్నారని, మంచిని ఎలా ఉపయోగించుకోవాలో, చెడుపై ఏలా అప్రమత్తత ఉండాలో ఎప్పటికప్పుడు రాస్తూ పలు సూచనలు చేస్తున్నారని చెప్పారు. మానవతావాదిగా, దార్శనికుడిగా, పాత్రికేయుడిగా అతని బహుముఖ రచనలు, కార్యక్రమాలు, ప్రాజెక్టులు భవిష్యత్ తరాలకు స్ఫూర్తినిస్తూనే ఉంటాయని ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు వక్తలు కొనియాడారు.

అంబేద్కర్ విగ్రహానికి నివాళ్లు

అఫ్జల్‌గంజ్, డిసెంబర్ 31 ప్రభాతవార్త: మాసబ్ ట్యాంకు పోచమ్మబస్తీ ప్రజలు డాక్టర్ బాబా సాహెబ్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి 69వ ఆదివారం పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా టిఎన్‌జిఒ విద్యాశాఖ అధ్యక్షులు కె.ఆర్.రాజ్‌కుమార్ మాట్లాడుతూ గత 70 వారాలుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్నట్లు తెలిపారు. రాజ్యాంగంలో పొందుపర్చిన హక్కులు,భాధ్యతలు నేటి యువత, యువకులు తెలుసు కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బస్తీవాసులు రవీందర్, వెంకటేష్,జి,మహేష్ గౌడ్,ఆర్.కె.శ్రీనివాస్,వేణు,ప్రవీణ్,శ్రీహరి గౌడ్,ప్రతాప్ గౌడ్, శ్రీకాంత్.శ్రీనివాస్, జబ్బార్,అబ్దుల్లా, యాదయ్య పాల్గొన్నారు.

పద్మశాలి కేలండర్‌ను ఆవిష్కరిస్తున్న బండకార్తిక చంద్రారెడ్డి

మార్కండేయ పద్మశాలి క్యాలండర్ ఆవిష్కరణ

తార్నాక, డిసెంబర్ 31 ప్రభాతవార్త: లాలాపేట్ మార్కండేయ పద్మశాలి సేవా సమాజం ట్రస్ట్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర కేలండర్‌ను నగర మాజీ మేయర్ బండకార్తిక చంద్రారెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరై ప్రారంభించారు. తనకు ఎప్పుడు సపోర్ట్ చేస్తున్న పద్మశాలిలకు అండగా ఉంటానని చెప్పారు. తార్నాక డివిజన్ అంటే తనకు ఇంటి కంటే ఎక్కువ అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలి సంఘం కన్వీనర్ బూర మల్లేషం, పద్మశాలి సేవా సమాజం ట్రస్ట్ చైర్మన్ దోమల లక్ష్మణ్ దాస్,వైస్ చైర్మన్ ఉద్దెమర్రి దేవేందర్, ప్రధాన కార్యదర్శి తలకొక్కుల వెంకట స్వామి, కోషాదికారి కొండ్ల వెంకటేశం పద్మశాలి, సహాయ కార్యదర్శి నాగరాజు, సలహాదారులు బిల్లా యాదగిరి, రుద్రవీణ, విజయ్‌కుమార్, గుర్రం బచ్చయ్య, పాండు, అరుణ బాయితో పాటు పలువురు పాల్గొన్నారు.

దూసరి ఆధ్వర్యంలో ఘనంగా అయ్యప్ప స్వామి పూజ

నల్లకుంటలోని తన నివాసంలో అయ్యప్ప స్వామి పూజ నిర్వహిస్తున్న దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్

హైదరాబాద్, డిసెంబరు 31 ప్రభాతవార్త: గోల్నాక డివిజన్ కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో అప్పయ్యస్వామి పూజ ఘనంగా జరిగింది. ఆదివారం నల్లకుంటలోని తన నివాసంలో జరిగిన అయ్యప్ప స్వామి పడిపూజకు స్వాములు భారీ ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు దూసరి వెంకట్‌గౌడ్, దూసరి మహేష్, ఎస్.లక్ష్మణ్‌గౌడ్, రాజుగురుస్వామిలు పాల్గొని పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు దూసరి శ్రీనివాస్‌గౌడ్ చేతుల మీదుగా పడిపూజ కార్యక్రమం జరిగింది. అంతకు ముందు రాజు గురుస్వామి ఆధ్వర్యంలో స్వామివారి భజనలు జరిగాయి.

అకృతి సుధాకర్‌ను సత్కరిస్తున్న కృష్ణమోహన్‌రావు

సత్కరించుకోవడంలో వైవిధ్యం ఉంది

సైఫాబాద్, డిసెంబరు 31 ప్రభాతవార్త: అత్యున్నత ప్రమాణాలతో, వైవిధ్యమైన కార్యక్రమాలను నిర్వహించే సంస్థ అకృతి అని తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ ఛైర్మన్ డా.వకుళాభరణం కృష్ణమోహన్‌రావు చెప్పారు. విభిన్న దిగ్గజ ప్రముఖులను సత్కరించిన అకృతి సుధాకర్‌ను నేడు సత్కరించుకోవడం కూడా వైవిధ్యంగా ఉందన్నారు. సుపథం సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం ఎన్‌ఎస్‌ఎస్‌లో సుధకార్‌కు జరిగిన ఆత్మీయ సత్కారంలో ఆయన ప్రసంగించారు. సమాజంలో ఎక్కడ మంచి ఉంటుందో అక్కడ గుర్తింపు వస్తుందనే సిద్ధాంతాన్ని నమ్మి అకృతి సుధాకర్ కార్యక్రమాలను నిర్వహిస్తుంటారని ఆయన చెప్పారు. సుధాకర్‌కు జరిగిన సత్కారం మొత్తం కళారంగానికి సంబంధించిన సత్కారంగా భావిస్తున్నానని కృష్ణమోహనరావు తెలిపారు. గౌరవ అతిథిగా పాల్గొన్న టి-పిసిసి అధికార ప్రతినిధి కల్వ సుజాతగుప్తా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కళలకు, కళాకారులకు ప్రాధాన్యత ఇస్ుందన్నారు. ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ వాసవి కబ్లీ స్థాపక అధ్యక్షుడు కొత్త వెంకటేశ్వర్‌రావు, సుపథం అధినేత మోహన్‌కృష్ణ తదితరలు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కాలేరు వెంకటేష్

హైదరాబాద్, డిసెంబరు 31 ప్రభాతవార్త: నల్లకుంటలోని ఆర్యవైశ్య సంఘం రూపొందించిన నూతన సంవత్సరం క్యాలెండర్‌ను అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ఆదివారం బాగ్ అంబర్‌పేటలోని ఒక హోటల్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎర్రం శ్రీనివాస్‌గుప్తా, బెజవాడ అంజన్నగుప్తా, కోశాధికారి ఉప్పల్ శ్రీనుకుమార్‌గుప్తా, లింగప్రకాష్‌గుప్తా, కె.మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ రజక సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్, కార్పొరేటర్ సాగర్‌గౌడ్ తదితరులు

తాయిక్వాండోలో
చిన్నారులకు, యువతీ యువలకు శిక్షణ

సైఫాబాద్, డిసెంబరు 31 ప్రభాతవార్త: నేటి సమాజంలో జరుగుతున్న దాడులను ఎదుర్కొవడానికి, ఆత్మరక్షణ కోసం యువతీ, యువకులకు తాయిక్వాండో విద్యా (కరాటె)లో శిక్షణ ఎంతో ముఖ్యమని లీ అకాడమీ వ్యవస్థాపకుడు బొమ్మ యశ్వంత్ చెప్పారు. రాత్రివేళల్లో అమ్మాయిలు, అబ్బాయిలు ఒంటరిగా వెళుతున్న సమయంలో అకతాయిలు ఎవరూ ఎక్కడ నుంచి దాడులు చేస్తారో తెలియని పరిస్థితి నెలకోందని, వారి నుంచి రక్షించుకోవడానికి ఆత్మరక్షణకు ఈ విద్య ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఆదివారం నాడిక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ విద్యను నేర్చుకునేందుకు అసక్తిగల చిన్నారులు, యువతీయువకులు అమీర్‌పేట్‌లోని ధరమ్‌కరం రోడ్డులోగల వివేకాందనంద కమ్యూనిటిహాల్‌లో లీ అకాడమీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. యశ్వంత్ రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఆనేక మెడల్స్‌ను సాధించడం జరిగిందని, అంతేకాకుండా ఎన్నో అవార్డులను సొంతం చేసుకున్నారని గురువులు తెలిపారు. ఈ మెడల్స్ సాధించడం వెనుక తల్లిదండ్రులు, గురువులైన మాస్టార్ జి.ప్రభాకర్‌గౌడ్, కె.శ్రీహరి, సీనియర్ కోచ్‌ల సహాయంతో తాయిక్వాండో విద్యను అభ్యసించి, ఎంతో మందికి శిక్షణ ఇస్తూ జాతీయ స్థాయిలో నిలబెట్టడం జరిగిందన్నారు. ఈ విద్య ద్వారా చిన్నారుల్లో ఆత్మరక్షణ, ఫిజికల్ ఫిట్‌నెస్, మెంటల్ ఎబిలిటి పెంపొందించడం కోసం తమ అకాడమీ ద్వారా శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. అకాడమీలో శిక్షణ పొందిన వారికి సర్టిఫికేట్లు, మెడల్స్, ప్రసంశపత్రాలను అందజేయడం జరుతుందన్నారు.

ప్రభుత్వ పెన్షనర్ల ఇళ్ల స్థలాలలో న్యాయం చేయాలి

సైఫాబాద్, డిసెంబరు 31 ప్రభాతవార్త: పెన్షనర్లకు కేటాయించిన ఇళ్ళ స్థలాల పంపిణి ప్రక్రియను అడ్డుకునే కుట్రలను మానుకోవాలని, ఇళ్ళ స్థలాల పంపిణినీ విచ్ఛిన్నం చేయాలనే కుట్రదారుల చర్యలను పసిగట్టి పెన్షనర్లకు న్యాయం చేయాలని తెలంగాణ ప్రభుత్వ పెన్షనర్ల సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆదివారం సంఘం ఆధ్వర్యంలో ఆనేక మంది ఈ కుట్రలకు వ్యతిరేకంగా గన్‌పార్కులో అమరవీరుల స్థూపం వద్ద నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కనకం కొమురల్లి, ప్రధాన కార్యదర్శి తూము అశోక్‌రెడ్డి మాట్లాడుతూ మూడు దశాబ్దాల క్రితం శౌరలింగంపల్లిలోగల గోపన్నపల్లిలోని ఉద్యోగులకు నాటి ప్రభుత్వం ఇళ్ళ స్థలాలు కేటాయించగా కొంత మంది ఉద్యోగ సంఘ నేతల స్వార్థపూరిత చర్యల వల్ల స్థలాలు న్యాయస్థానం వివాదంలో చిక్కుకుని పంపిణి ప్రక్రియ పూర్తి కాలేదన్నారు. దీంతో ప్రస్తుతం భాగ్యనగర్ టిఎన్జీవొ గచ్చిబౌలి హౌసింగ్ సొసైటి పాలకవర్గం ఈ స్థలాన్ని తన అధీనంలోకి తీసుకుని సర్వీస్ సీనియారిటి ప్రకారం 845 మంది సీనియర్ పెన్షనర్లను లబ్ధిదారులగా గుర్తించిందన్నారు. సొసైటితో సంబంధం లేనివారు కొంత మంది ఈ ఇళ్ళ స్థలాల పంపిణి ప్రక్రియను అడ్డుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. పెన్షనర్ల పట్ల ప్రభుత్వం మానవతా దృక్పదంతో వ్యవహరించి న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

అభివృద్ధి కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యత

ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ

ఎమ్మెల్యే గాంధీని సన్మానిస్తున్న స్థానికులు

కెపిహెచ్‌బి కాలనీ, డిసెంబర్ 31, ప్రభాతవార్త : నియోజక వర్గంలో అభివృద్ధి కార్యక్రమాలకే అధిక ప్రాధాన్యత కల్పిస్తానని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ పేర్కొన్నారు. కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని రామారావు నగర్ కాలనీలో పది లక్షల రూపాయల అంచనా వ్యయంతో ఎమ్మెల్యే (సిడిఎఫ్ ఫండ్) నిధులతో నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావుతో కలిసి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ రామారావు నగర్ కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు 10లక్షల రూపాయలు మంజూరి చేయడం జరిగిందని, భవనంను త్వరితగతిన నిర్మాణ పనులు చేపట్టి అందుబాటులోకి తీసుకురావడం చాలా సంతోషకరమైన విషయం అన్నారు. కమ్యూనిటీ హాల్‌ను కాలనీ సంక్షేమం, అభివృద్ధి కోసం చక్కగా సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అదేవిధంగా కమ్యూనిటీ హాల్‌లో సమావేశాలు, సభలు, చిన్న చిన్న ఫంక్షన్‌లు, జన్మదిన వేడుకలు నిర్వహించుకునేందుకు వీలుగా భవనం నిర్మించినందుకు సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రామారావు కాలనీ అధ్యక్షులు రాజు, సత్యశంకర్ జనరల్ సెక్రటరీ, లోకేస్ సెక్రటరీ, జయప్రసాద్, శ్రీనివాస్, ప్రభాకర్‌రెడ్డి, వెంకట్‌రావు, నాగరాజు, మహేందర్‌రెడ్డి, మహేందర్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

అయ్యప్ప నామ స్మరణతో మారుమ్రోగిన గౌలిదొడ్డి

భగవన్నామ స్మరణంతో సర్వ పాపాలు హరించబడుతాయి : నాగేష్ యాదవ్

గౌలిదొడ్డిల జరిగిన అయ్యప్ప స్వామి మహాపడి పూజలో పాల్గొన్న స్వాములు, భక్తులు

నార్సింగి, డిసెంబర్ 31 ప్రభాతవార్త : భగవన్నామ స్మరణంతో సర్వ పాపాలు హరించబడుతాయని బిఆర్‌ఎస్ సీనియర్ నేత గొల్ల నాగేష్ యాదవ్ పేర్కొన్నారు. నార్సింగి మున్సిపల్ పరిధిలోని గౌలిదొడ్డిలో దారుగుపల్లి ప్రభాకర్ గురుస్వామి నిర్వహించిన హరిహర తనయుడు అయ్యప్ప స్వామి మహా పడి పూజ కార్యక్రమం భక్తులను భక్తి సాగరంలో ముంచెత్తింది. ఉదయం నుంచి రాత్రి 10.గంటల వరకు గౌలిదొడ్డి మొత్తం అయ్యప్ప నామ స్మరణంతో మారుమ్రోగిపోయింది. గోపాల్‌సింగ్, భగువాన్‌సింగ్ గురుస్వాముల చేతులపై ఈ పూజ శాస్త్రోక్తంగా జరిగింది. ఈ సందర్భంగా పెద్దపుల ఈశ్వర భజన మండలి చేత నిర్వహించబడ్డ భజన కార్యక్రమం ఆద్యాంతం భక్తులను అలరించింది. వందలాది మంది అయ్యప్ప మాల ధారులు, భక్తులు ఈ వేడుకలో పాల్గొని లయబద్ధంగా భజన పాటలు ఆలపిం చారు. ఈ వేడుకలో సీనియర్ బిఆర్‌ఎస్ నాయకుడు గొల్ల నాగేష్ యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాలంతో సమానంగా పరుగులు తీస్తున్న నేటి ఆధునిక కాలంలో సైతం యువతరం ఆధ్మాత్మికతకు పెద్దపీట వేస్తుండడం, అయ్యప్ప మాలలు ధరిస్తూ, కఠిన నియ మాలను పాటిస్తుండడం ఆనందంగా ఉంద న్నారు. ఆధ్యాత్మికతలో లభించే ఆనందం, సంతృప్తి అనంతమైందన్నారు. మన సనాతన ధర్మంలోని ప్రతీ ఆచారం, పర్వదినం సర్వ ప్రాణికోటికి మేలు చేసేదిగా ఉంటుందని, ఇందుకు మనం గర్వించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, అయ్యప్ప స్వాములు సంతోష్, తిరుపతయ్య, అన్నదాతలు దారుగుపల్లి ప్రమీల, సత్యనారాయణ, సుధాకర్‌లతో పాటు భక్తజనం పెద్ద ఎత్తున పాల్గొని కలియుగ ప్రత్యక్ష దైవమైన అయ్యప్ప స్వామి కరుణా కటాక్షాలకు పాత్రులయ్యారు.

బ్రహ్మానందంకు జీవితసాఫల్య పురస్కారంతో స్వర్ణకంకణం ప్రదానం

రవీంద్రభారతి, డిసెంబరు 31 ప్రభాతవార్త : ప్రముఖ సాంస్కృతిక సేవాసంస్థ రాగసప్తస్వరం 35వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ప్రముఖ నటుడు, హాస్యబ్రహ్మ బ్రహ్మానందంకు జీవిత సాఫల్య పురసా్కరంతో స్వర్ణకంకణ ప్రదానం, అమెరికాలో స్థిరపడిన ప్రముఖ నాట్యగురువు జమైకా ట్రేడ్ కమిషనర్ వింజమూరి సుజాతకు ఆత్మీయ సత్కారం చేయనున్నట్లు సంస్థ వ్యవస్థాపకురాలు వి.ఎస్.రాజ్యలక్ష్మి మీడియా సమావేశంలో పేర్కొన్నారు. రవీంద్రభారతి ప్రధాన మందిరంలో ఈ నెల 3 బుధవారం సాయంత్రం 5.30గంటల నుండి తెలంగాణ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతికశాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు సభాధ్యక్షతన జరిగే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హర్యానా రాష్ట్ర గవర్నరు బండారు దత్తాత్రేయ విశిష్ట అతిథులు తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, మహిళా శిశుసంక్షేమశాఖల మంత్రి డా. ధనసరి అనుసూయ సీతక్క, పార్లమెంటు సభ్యుడు డా. కె.లక్ష్మణ్, రామకృష్ణరాజు, ఎం.మురళీమోహన్, టర్కీ కాన్సలేట్ జనరల్ ఎల్మన్ ఒకన్, ఐటో ప్రెసిడెంట్ డా. అసఫ్ ఇక్బాల్ తదితరులతో కలిసి ముందుగా ప్రముఖ నటుడు బ్రహ్మానందంను ఘనంగా జీవిత సాఫల్య పురస్కారంతో సత్కరించి స్వర్ణకంకణం ప్రదానంచేసి, అనంతరం వింజమూరి సుజాతకు ఘనంగా ఆత్మీయ సత్కారం చేయనున్నట్లు వివరించారు.

ఈ కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికను మంత్రి జూపల్లి కృష్ణారావు చేతులమీదుగా సంస్థ సభ్యులు రాజ్యలక్ష్మి, కె.అహల్య, శ్రీదేవి, సుజాతలతో కలిసి ఆవిష్కరించి అధిక సంఖ్యలో సినీప్రియులు, ఔత్సాహిక ప్రేక్షకులు విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

బస్తీలు, కాలనీలల్లో అయోధ్య శ్రీరామ పూజిత అక్షితల కళశాల వితరణ

కళశాలతో బస్తీలో పర్యటన చేస్తున్న సంయోజక్‌లు మహిళలు

హైదరాబాద్, డిసెంబర్ 31 ప్రభాతవార్త: బస్తీలు కాలనీలల్లో అయోధ్య శ్రీరామ పూజిత అక్షితల కళశాల వితరణ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఇంటింటికి రామ భక్తిని నింపేందుకు శ్రీరామ పూజిత అక్షితల కళశాల వితరణ కార్యక్రమాన్ని చేపట్టామని శ్రీరామ జన్మ భూమి తీర్థక్షేత్ర సభ్యులు మూల రవీందర్ గౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం శ్రీహనుమాన్ ఆలయం, జైస్వాల్ గార్డెన్,ఓల్డ్ జైస్వాల్ గార్డెన్, ఖాద్రి భాగ్, శంకర్‌నగర్ బస్తీలల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా సంయోజక్‌లు, సంచాలక సమితి సభ్యులు భజన చేస్తూ ఊరేగింపుగా కలశాలతో తిరిగారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ జన్మ భూమి తీర్థక్షేత్ర సభ్యులు ఎస్.శ్రీధర్ గౌడ్, సి.శ్రీనివాస ముదిరాజ్, కర్రి రవీందర్, ప్రసన్నాంజనేయులు, వినోద్‌కుమార్, జి.వంశి కృష్ణ, ఎం.అరుణ్ కుమార్, శ్రీనివాస్, శోభ, స్వప్న, ప్రియ, నాగిని, అనిల్ చారి, జె.కె.రాయుడు, శంకర్ గౌడ్, మంజుల, సతీష్, శివకుమార్, చంద్రశేఖర్ గౌడ్, మధు గౌడ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు

బిజెపితోనే అభివృద్ధి సాధ్యం

మైలార్‌దేవ్‌పల్లి, డిసెంబరు 31 ప్రభాతవార్త : రాజేంద్రనగర్ బిజెపి కార్యాలయంలో ఆదివారం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 108వ మన్‌కీ బాత్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రంగారెడ్డి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి వై.శ్రీ ధర్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని తెలి

మల్లన్న స్వామి ఆలయానికి వస్తున్న ఎమ్మెల్యే పి. సంజీవరెడ్డి

మల్లన్నస్వామి జాతరలో ఎమ్మెల్యే పూజలు

నారాయణఖేడ్, డిసెంబర్ 31 ప్రభాతవార్త: కల్హేర్ మండలం మాసాన్ పల్లి గ్రామశివారులోగల మల్లన్నస్వామి జాతరలో నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టరు పి.సంజీవరెడ్డి పాల్గొని ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యేకు శాలువతో సన్మానించారు. అనంతరం జాతరలో పాల్గొన్న మహోత్సవ కమిటీ సభ్యులకు ప్రజలకు ఎమ్మెల్యే అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ చైర్మన్ యాదవరెడ్డి, మల్‌దోడ్డి తుకారం,శ్రీకాంత్, అనిల్‌సేట్, హుస్సేన్, బలరాం, రమేష్, కృష్ణ, శ్రీనునాయక్, తదితరులు పాల్గొన్నారు.

లింగాయత్ సమాజ్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

లింగాయత్ సమాజ్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కమిటీ బాధ్యులు

జహీరాబాద్, డిసెంబరు 31, ప్రభాతవార్త: 2024 నూతన క్యాలెండర్‌ను ఆదివారం పట్టణంలో ఆవిష్కరించారు. అంతకుముందు మహాత్మా బసవేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రార్థనలుచేశారు. కార్యక్రమంలో లింగాయత్ సమాజ్ అధ్యక్షులు శెట్కార్ రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి రేకుళ్లి సుభాష్, బాధ్యులు బస్వరాజ్ మడపతి, అశోక్‌కుమార్ బశెట్టి, ఉల్లిగడ్డ చంద్రశేఖర్, అప్పారావు గున్నెల్లి, సోమశేఖర్ పాటిల్, బెండి చంద్రశేఖర్, మాతంశెట్టి రాజ్‌కుమార్, బస్వరాజ్, అరుణ్‌కుమార్, హోతి ప్రకాశ్, విజయకుమార్ మడపతి, మల్లికార్జున్ తంబోలె, అక్కన బళగ అధ్యక్షురాలు మంజుల మడపతి, పద్మజ ఉల్లిగడ్డ పాల్గొన్నారు.

జాతర ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ మంత్రి



శ్రీ భ్రమరాంబ మల్లికార్జున జాతరలో పాల్గొన్న మాజీమంత్రి చంద్రశేఖర్

జహీరాబాద్, డిసెంబరు 31, ప్రభాతవార్త: మండలంలోని ఉగ్గేల్లి గ్రామంలో నిర్వహించిన శ్రీభ్రమరాంబ మల్లికార్జునస్వామి జాతర ఉత్సవాల్లో మాజీ మంత్రి, నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి డాక్టర్ చంద్రశేఖర్ పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉగ్గెలి రాములు, రామలింగారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, హర్షద్ అలీ, నరసింహారెడ్డి, మక్సుద్, శివకుమార్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

టీబేస్ కొత్త సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ

టీబేస్ నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

జహీరాబాద్, డిసెంబరు 31, ప్రభాతవార్త: టీబేస్ జహీరాబాద్ డివిజన్ 2024 సంవత్సరం క్యాలెండర్‌ను ఆదివాసం ఆవిష్కరించారు. టీబేస్ జహీరాబాద్ డివిజన్ అధ్యక్షులు తుకారాం చవాన్, ప్రధాన కార్యదర్శి హన్మంతు పవార్, గౌరవ అధ్యక్షులు హీరు రాథోడ్‌ల ఆధ్వరనయంలో పట్టణంలో నిర్వహించిన కొత్త సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తులసిరామ్ రాథోడ్, సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి అర్జున్ చవాన్, రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు, ఎంఈఓ శ్రీనివాస్ బానోత్, ఎంఈఓ మారుతి రాథోడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రమేష్ బానోత్, హీరాలాల్ చవాన్, నాను సింగ్ రాథోడ్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు జైసింగ్ చవాన్, నాయకులు హీరా లాల్ పవార్, ఎల్ఐసి శెట్టి, కిషన్ చవాన్, టోగు చవాన్, ఖీరు రాథోడ్, ధల్‌సింగ్ రాథోడ్, మోహన్ సింగ్ రాథోడ్, ధన్‌రాజ్ లెక్చరర్, సుభాస్, లాల్‌సింగ్, వేణు రాథోడ్, సిఆర్‌పి పండు పవార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బసవన్న ఆలయ ద్వితీయ వార్షికోత్సవం

బసవన్న నాగుల ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

ఝరాసంగం, డిసెంబరు 31, ప్రభాతవార్త: మండల కేంద్రంలో బసవన్న, నాగుల ఆలయలో ఆదివారం భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆదివారం గ్రామంలోని బసవన్న ఆలయ ద్వితీయ వార్షికోత్సవ ఉత్సవాలను భక్తులు భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఆలయంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు హోమాలు, పూర్ణాహుతి, అభిషేక పూజలను భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. కార్యక్రమంలో ధర్మకర్త ఎంపి సంగమేశ్వర్ పాటిల్, ఎంపిటిసి సభ్యులు రజిని ప్రియ సంతోష్ పాటిల్, సిద్దన్న పాటిల్, శివప్రసాద్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

రైతుబంధు డబ్బులు రైతుల ఖాతాలో జమ చేయాలి

రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు పత్రాల యాదాగౌడ్

నర్సాపూర్, డిసెంబర్ 31, ప్రభాతవార్త:

యాసంగి పంటల కోసం రైతుబంధు డబ్బులను రైతుల ఖాతాలో జమ చేసి రైతులను ఆదుకోవాలని రైతురక్షణ సమితీ జిల్లా అధ్యక్షులు పత్రాల యాదాగౌడ్ అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల సమయంలో రైతుబంధు డబ్బులు విడుదల అయినప్పటికి రైతుల ఖాతాలో జమ చేయలేదన్నారు. ఈ మేరకు యాసంగి పంటల పెట్టుబడికోసం రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించి రైతుబంధు డబ్బులను వారి ఖాతాలో జమ చేయాలన్నారు. కాగా కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా పేరిట ఎకరాకు 15 వేలు ఇస్తామని ప్రకటించిన ఇంతవరకు అతీ గతీ లేదన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చే రైతుబంధు డబ్బులైనా రైతుల ఖాతాలో జమ చేసి రైతులను ఆదుకోవాలని రైతు రక్షణ సమితీ జిల్లా అధ్యక్షులు పత్రాల యాదాగౌడ్ విజ్ఞప్తి చేశారు.

బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేయనున్న శ్రీధర్‌గుప్త

నర్సాపూర్, డిసెంబర్ 31, ప్రభాతవార్త:

నర్సాపూర్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీకి భారీ నష్టం కలగనుంది. మాజీ ఎమ్మెల్యే సిహెచ్ మదన్‌రెడ్డికి ముఖ్యఅనుచరుడు, అత్యంత సన్నిహితుడు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పైడి శ్రీధర్‌గుప్త బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేయనున్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు. బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పైడి శ్రీధర్‌గుప్త తెలంగాణ ఉద్యమ సమయం నుండి బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయడం జరిగింది. శ్రీధర్‌గుప్త మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డితో కలిసి నియోజకవర్గంలో పార్టీ సమావేశాలకు, అభివృద్ధికి వెన్నంటి ఉండి ఎంతగానో కృషి చేశారు. కాగా ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో నర్సాపూర్ ఎమ్మెల్యే టికెట్టు మదన్‌రెడ్డికి అధిష్టానం ఇవ్వకపోగా ప్రసుత్త ఎమ్మెల్యే సునీతా రెడ్డి కేటాయించింది. అలాగే మాజీఎమ్మెల్యే మదన్

బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరనున్న పైడి శ్రీధర్‌గుప్త

రెడ్డికి మెదక్ ఎంపి టికెట్టు ఇస్తామని అధిష్టానం హామీ ఇచ్చిన విషయం తెల్సిందే. అయితే ప్రస్తుతం మెదక్ నుండి మాజీ సిఎం కెసిఆర్ ఎంపిగా బరిలో ఉంటారన్న వార్తలు రావడంతో మదన్‌రెడ్డికి మెదక్ ఎంపి టికెట్టు రాదేమోన్న సందేహాలు కలుగుతున్నాయి. దీంతో నర్సాపూర్ ఎమ్మెల్యే టికెట్టు ఇవ్వక మెదక్ ఎంపి టికెట్టు మదన్‌రెడ్డికి రాకపోవడంతో మనస్థాపం చెంది శ్రీధర్‌గుప్త బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి అనుచరులతో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. ఈ సందర్భంగా శ్రీధర్‌గుప్త మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డిని బిఆర్ఎస్ పార్టీ మోసం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో మనస్థాపం చెంది బిఆర్ఎస్ గుడ్‌బై చెబుతున్నానన్నారు. ఈమేరకు అనుచరగణంతో చర్చించి పెద్దఎత్తున సిఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. దీంతో నర్సాపూర్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీకి తీవ్రంగా నష్టం కలుగనుందని పలువురు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు

శబరిమల అయ్యప్ప దర్శనానికి బయలుదేరిన దీక్షాపరులు

మొయినాబాద్, డిసెంబర్ 31 ప్రభాతవార్త: మొయినాబాద్ మండల పరిధిలోని యెన్కెపల్లి గ్రామంలో హరి హరి తనయుడు అయ్యప్ప స్వామి దీక్షా పరులు సుమారు 41 రోజుల పాటు అయ్యప్ప మాల ధరించి నియమనిష్టలతో పూజలు చేశారు. అనం తరం స్వామి దర్శనానికి ఆదివారం బయలుదేరి వెళ్లారు. మండల కేంద్రం నుంచి భారీ సంఖ్యలో అయ్యప్ప భక్తులు శబరిమల దర్శనానికి వెళ్లారు. దీనికి ముందు అయ్యప్పలు మహా పడి పూజను వైభవోపేతంగా నిర్వహించారు. స్వామియే శరణం అయ్యప్ప అంటూ స్వామి వారి భక్తిగీతాలను ఆలపిస్తూ శబరిమల బయలుదేరి వెళ్లారు. అయ్యప్పల కుటుంబ సభ్యులు, స్నేహితులు, బంధువులు పెద్ద ఎత్తున వచ్చి శబరిమల వెళ్లే వారిని సాగనంపారు. ఈ సందర్భంగా యెన్కెపల్లి ఎంపిటిసి రితీష్‌రెడ్డి ఆధ్వర్యంలో అన్నప్రసాదాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి రితీష్‌రెడ్డి, సర్ధార్‌నగర్ మార్కెట్ కమిటీ డైరక్టర్ కుమ్మరి రాము, సన్నిధానం గురుస్వామి, కృష్ణ గురుస్వామి, రమేష్‌గౌడ్ గురుస్వామి, దామోదర్‌రెడ్డి స్వామి, రామచందర్ ముది రా జ్, అనంతరెడ్డి, సురేష్ గురుస్వామి, పెండ్యాల శ్రీనివాస్, కుమ్మరి శ్రీనివాస్, గ్రామ వార్డు సభ్యులు, సుధాకర్, సురేష్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా కళ్యాణ మహోత్సవం

శంకర్‌పల్లి, డిసెంబర్ 31 ప్రభాతవార్త: నేటి ఆధునిక యుగంలో అనేక ఒడిదుడుకులు ఎదుర్కొంటున్న మనిషి జీవితానికి ఊరటనిచ్చేది భగవంతుని కృప మాత్రమే అని చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి భీమ్ భరత్ అన్నారు. ఆదివారం నాడు అత్యంత వైభవంగా శ్రీ గొల్ల కేతమ్మ బ్రమరాంబ మల్లికార్జున స్వామి, బీరప్ప కామరాతి కళ్యాణ మహోత్సవం గ్రామ పెద్దలు ప్రముఖుల సమక్షంలో వైభవోపేతంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో భీమ్ భరత్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కళ్యాణ మహోత్సవంలో భీమ్ భరత్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ ప్రఖ్యాత బీరప్ప గొల్ల కేతమ్మ కళ్యాణంలో పాల్గొనడం తన పూర్వ జన్మ సుకృతమని అన్నారు. ఇంతటి ప్రతిష్ట కలిగిన ఆలయ అభివృద్ధికి శాయశక్తులా అంకిత భావంతో తన వంతు సహకారం అందించేందుకు కృషి చేస్తానని అన్నారు. తనపై ప్రత్యేక ప్రేమాభిమానాలు చూపిం చిన ఆలయ నిర్వాహకులుకు, గ్రామ ప్రజలకు తన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బద్దం కృష్ణారెడ్డి, మండల పార్టీ అధ్య క్షుడు జనార్ధన్‌రెడ్డి, ఉదయ్‌మోహన్‌రెడ్డి, దేవుల నాయక్, సర్పంచ్ మోహన్‌రెడ్డి, అశోక్ నాయక్, ప్రశాంత్, శరత్‌రెడ్డి, శ్రీకాంత్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

దళితుల ఆత్మగౌరవ విజయోత్సవ ర్యాలీని జయప్రదం చేయాలి

కొడంగల్, డిసెంబర్ 31ప్రభాతవార్త భీమా కరేగావ్ 206వ శౌర్య దిన్సోతవాన్ని పురస్కరించుకొని సోమవారం కొడంగల్‌లో నిర్వహించే దళితుల ఆత్మగౌరవ విజయోత్సవ ర్యాలీని జయప్రదం చేయాలని తెలంగాణా ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఎర్రన్‌పల్లి శ్రీనివాస్,ఎస్సీ,ఎస్టీ మార్టిన్ కమిటీ సభ్యులు కోస్గీ దస్తప్పలు పిలుపునిచ్చారు. ఆదివారం వారు విలేకరులతో మాట్లాడుతు సోమవారం సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి వరకు గాంధీనగర్ నుంచి అంబేద 7ర్ చౌరస్తావరకు రా ్యలీ చేపడుతున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని దళిత,బహుజన బిడ్డలు అధిక సంఖ్యలో తరలివచ్చి ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా జైభీమ్ యూత్ అధ్యక్షులు సాయికుమార్,అంబేద్కర్ సంఘం అధ్యక్షులు రావులపల్లి హన్మంతు, వెంకట్, మహేష్, శ్రీనివాస్, అజయ్‌కుమార్ పాల్గొన్నారు.

ఆవు మృతికి కారణమైన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి

యజమాని చెన్‌గోముల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు

పూడూరు, డిసెంబర్ 31, ప్రభాతవార్త : ఆవు మృతికి కారణమైన వ్యక్తులపై కఠినచర్యలు తీసుకోవాలని కోరుతూ యజమాని చెన్‌గోముల్ పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు చేసి న సంఘటన పూడూరు మండంల పరిధిలోని ఎన్కెపల్లి గ్రామంలో చోటు చేసు కుంది. ఎస్ఐ గిరి కథనం ప్రకారం వికారాబాద్‌జిల్లా పూడూరు మండలం పరిధిలోని ఎన్కెపల్లి గ్రామానికి చెందిన కిష్టం గోపాల్ (48) అనే పశువుల రైతు అదే గ్రామానికి చెందిన భూమిలో యజమాని హైమద్‌బాబా అనుమతితో కొట్టాన్ని నిర్మించుకొని 40 పశువులను కట్టేస్తున్నాడు. అయితే ఈనెల 30వతేదీ మధ్యాహ్నం సమయంలో అదే గ్రామానికి చెందిన కంతల భీమయ్య,కిష్టం శ్రీశైలం,కిష్టం నరేష్,తూంపల్లి రాఘవేందర్. నాల్లపురం లక్ష్మ య్య లు,మరికొందరు వ్యక్తులతో కలిసి రాఘవేందర్ జేసిబితో పశువుల యజమాని వద్దన్నా వినకుండా కొట్టాన్ని కూల్చివేశారు. అదేరోజు సాయంత్రం పశువుల యజమాని భోజనకోసం ఇంటికి వెళ్లి తిరిగి కొట్టవద్దకు వచ్చేసరికి ఆవుమృతి చెందిఉంది. ఈ విష యంపై పశువుల యాజమాని పైన పేర్కొన్న వ్యక్తులపై పిర్యాదు చేయగా,ఈ మేరకు చెన్‌గోముల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాపు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

అన్నదానం ... మహాదానం

అయ్యప్ప స్వాములకు అన్నదానం చేసిన కాంగ్రెస్ నేత

నందిగామ డిసెంబరు31,ప్రభాతవార్త : అన్నదానం మహాదాన మని, ఈ పుణ్యకార్యం చేసిన వారి జీవితం ధన్యమని మహాభాగ్య మని గురుస్వామి హరిజీవన్ స్పష్టం చేశారు. ఆదివారం నందిగామ మండలం బండనుగూడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నేత పసుల బుచ్చయ్య అయ్యప్ప స్వామి దేవాలయంలో స్వాము లకు అన్నదానం నిర్వహించారు. అనంతరం అన్నదాన ప్రభు పసుల బుచ్చయ్య లలిత దంపతులను ఆలయ కమిటీ నిర్వహ కులు పూలమాల శాలువా వేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి దేవల్లే కుమారస్వామి గౌడ్,కాంగ్రెస్ మండల పార్టీ అధ్య క్షుడు జంగ నరసింహులు స్వాములు తుమ్మల నరసింహులు యా దవ్ ,నంబర్ రాజు,శ్రీకాంత్ గౌడ్,బండారం సుదర్శన్ గౌడ్, మల్లే ష్ యాదవ్,యాదయ్య, ఆయా గ్రామాల నుండి వచ్చిన అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపాలి

న్యూఇయర్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే,మాజీ ఎమ్మెల్యే

నందిగామ డిసెంబరు 31, ప్రభాతవార్త :

నూతన సంవత్సరం 2024ను పురస్కరించుకొని పలువరు రాజకీయ ప్రముఖులు, అధికారులు మండల ప్రజలకకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కొత్త సంవత్సరం ప్రజలందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, కేశంపేట జడ్పిటిసి తండ్రా విశాల శ్రవణ్‌రెడ్డి, ఉమ్మడి మండలాల మాజీ ఎంపిపి ఎం.శివశంకర్ గౌడ్‌లు భగవంతుని ఆకాంక్షిస్తూ న్యూఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం నందిగామ సరిహ ద్దులో ఉన్న ఎఫ్‌సిఎన్‌లో జరిగిగన అనాథల అన్నదాన కార్యక్ర మంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే,మాజీ ఎమ్మెల్యేలు ప్రజలందరు సుఖసంతోషాలు,సిరిసంపదలు,సంపూర్ణ ఆరోగ్యం కలగాలని వారు భగవంతుని వేడుకున్నారు. యువతి, యువకు లకు, న్యూఇయర్‌లో నూతన ఒరవడితో, కొత్త ప్రణాళికలతో సిద్ధమై, అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని వారు కొరుకున్నారు.

హనుమాన్ విగ్రహ నిర్మాణ స్థలం భూమి పూజకు రావాలి

ఆదిభట్ల డిసెంబరు31,ప్రభాతవార్త : హరిహర అఖండ క్షేత్రం పెద్దచెరువు కోనకట్ట వీరపట్నం పరిసర ప్రాంతాలు సుభిక్షంగా సస్య శామలంగా ఉండాలని కాంక్షిస్తూ నిర్మించ తలపెట్టిన 108 అడుగుల పంచముఖ హనుమాన్ విగ్రహ నిర్మాణ స్థలం భూమి పూజకోసం స్థానిక శాసన సభ్యులు మలిరెడ్డి రంగారెడ్డికి సధావెంకట్‌రెడ్డి ఆహ్వానం అదివారం అందజేశారు. అందుకు ఎమ్మెల్యే సహానుకులంగా స్పందించి మంచి నిర్ణయం ఆధ్యాత్మిక చింతనతో మానసి ప్రశాంతత ఉంటుందని అందుకు తన వంతు సహయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని అభయమించారు. పెద్దచెరు వుకట్టను పర్యటక కేంద్రం తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని పంచ ముఖ హనుమాన్ విగ్రహాఎర్పాటుతో మరింత అద్యత్మిక క్షేత్రంగా మారనుందన్నారు. అనంతరం అఖండక్షేత వ్యవస్థాపకులు సధా వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ..భూమి పూజ జనవరి 09 2024 ఉద యం జగద్గురు శంకరాచార్యులు హంపీ విరూపాక్ష విధ్యారణ్య మహా సంస్థాన పీఠాధిశులు విధ్యారణ్య భారతి స్వామీజీ క్షేత్ర సంద ర్శనకు విచేయుచ్చునట్లు తెలిపారు. పాండు రంగా రెడ్డి,కౌన్సిలర్ నందు,రమేష్,చందు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలకు చేరుకున్న అయోధ్య రామయ్య అక్షింతలు

కందుకూరు, డిసెంబర్ 31, ప్రభాతవార్త: రామయ్య అక్షింతలు మండల పరిదిలోని గ్రామ గ్రామానికి అందించే విదంగా ప్రజలకు చేరేవిదంగా వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. వేదపండితులు రేవల్లి రాజుశర్మ వేద మంత్రోచ్చరణల మధ్య అక్షింతలకు పూజలు చేసి సవ్వయం సేవకులకు, రామయ్య భక్తులకు అక్షింతల వితరణ భాద్య తలను అప్పగించారు. ఈ సందర్భంగా అర్ఎస్ఎస్ మహేశ్వరం జిల్లా ప్రచారఖ్ అం జనేయులు మాట్లాడుతు 500 వందల సంవత్సరాల నిరీక్షణ తర్వాత సాఫల్య మైన అయోద్య రామాలయ ప్రాణ ప్రతిష్ట జరుపుకోవడం జరుగుతుందన్నారు. 2024 జనవరి 22 జరిగే ఈ కార్యక్రమం దేశ, విదేశాలలోని రామయ్యభక్తులు హిందుత్వ వాదులందరు దీపాలళి పండుగలా ప్రతి గుమ్మంముందు ఇందిలోను దీపాలను వెలిగించి ఉత్సవాలు జరుపుకోవాలని పిలుపు నిచ్చారు. రామయ్య అక్షిం తలు గ్రామ గ్రామాన ప్రతి హిందు కుటుంబానికి చేరేవిదంగా వితరణ కార్యక్ర మాన్ని నిర్వహిస్తున్న భక్తులు, సంయోజఖ్‌లు హిందు భందువులు బాద్యతగా అందించాలని కోరారు. అయోధ్య రామయ్య జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ సం యోజఖ్ కందడి శ్రీరామ్, కందుకూరు ఖండ అర్ఎస్ఎస్ కార్యవాహ శ్రీకాంత్, సహకార్యవాహ గౌర శ్రీను, ప్రవీణ్, ఖండ కార్యకరనీ విష్ణు, అమ్రవాది మనోహర్, సురేష్, అనిల్, సాయి, ప్రవీణ్‌గౌడ్, జిల్లా సహ భౌద్ధిఖ్ ప్రముఖ్ కంబాలపల్లి గిరిబాబు పాల్గొన్నారు.

నేదునూరు మాజీ సర్పంచ్ అనారోగ్యంతో మృతి

కందుకూరు, డిసెంబర్ 31, ప్రభాతవార్త: నేదునూరు మాజీ సర్పంచ్ బద్దుల మల్లయ్య అనారోగ్యంతో చికిత్స పొందుతు అదివారం మ్రుతి చెందారు. సౌమ్యుడు మ్రుదు స్వభావి అయిన మలయ్య మండలంలోని మేజర్ గ్రామ పంచాయతీ అయి న నేదునూరు గ్రామ సంర్పంచ్‌గా 2006 నుండి ఐదు సంవత్సరాల కాలం పదవీ బాద్యతలు నిర్వహించారు. అయన పాలనలో గ్రామంలో అనేక అభివృద్ధి కార్య క్రమాలను నిర్వహించి ప్రజల మన్ననలు పొందారు. సిపిఎం సహకారంతో సర్పం చ్‌గా ఎన్నికైనా పార్టీల కతీతంగా ప్రజలను కలుపుకుని వెల్లేవారని అన్ని వర్గాల ప్రజల మన్ననలు పొందారని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. మల్లయ్య అకాల మర ణం పట్ల కమ్యూనిస్టు నాయకులు అంకగళ్ళ కుమార్, ఉపసర్పంచ్ సిపిఎం మం డల కార్యదర్శి బి శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ ఉన్ని సాయిలు, యం యాదయ్య, రాములు, జంగయ్య మల్లయ్య నివాసానికివెళ్లి శ్రద్దాంజలి ఘటించి వారి కుటుం బానికి సానుబూతిని తెలియజేశారు.

అక్షర స్కూల్ విద్యార్థులు అదుర్స్

జాతీయ స్థాయి సైన్స్ ఫెయిర్‌లో ప్రతిభ

మొబైల్ మైక్రోస్కోప్ ఎగ్జిబిట్‌కు ఉత్తమ బహుమతి

ఇస్రో, నాసాలో ప్రదర్శనకు అనుమతి

తాండూరు, డిసెంబరు 31, ప్రభాతవార్త : వికారాబాద్ జిల్లా తాండూరులోని అక్షర స్కూల్ విద్యార్థులు అదుర్స్ అనిపించుకున్నారు. జాతీయ స్థాయి సైన్స్ ఫెయిర్‌లో తమ ప్రతిభ చాటారు. మొబైల్ మైక్రోస్కోప్ ఎగ్జిబిట్‌కు ఉత్తమ బహుమతి పొందారు. సూక్ష్మ కణాలను పెద్దదిగా చూపే, అరచేతిలో పట్టే మొబైల్ మైక్రోస్కోప్‌ను తయారు చేసిన అక్షర స్కూల్ విద్యార్థులు సందీప్, అనిరుద్, వర్షలు జాతీయ స్థాయిలో ప్రతిభను చూపించారు. శనివారం మహారాష్ట్రలోని పూణేలో జరిగిన 50వ రాష్ట్రీయ బాల వైజ్ఞానిక ప్రదర్శనలో ఉత్తమ బహుమతి సాధించారు. జిల్లా, రాష్ట్ర, సౌత్ జోన్ స్థాయిలో ప్రతిభను చూపిస్తూ ఏకంగా జాతీయ స్థాయికి చేరుకోవడంతో పాటు ఇస్రో, నాసా, ఐఐఎస్ఈఆర్‌లో ప్రదర్శించేందుకు అనుమతి పొంది అదుర్స్ అనిపించారు. అంతేకాకుండా వివో ఇగ్నేట్(టెక్నాలజీ ఆండ్ ఇన్నోవేషన్ అవార్డు) అవార్డు కోసం జాబితాలో తన పేరు నమోదు చేసుకుంది. అత్యుత్తమ ఎగ్జిబిట్‌ని తయారు చేసి ప్రతిభ చూపిన అక్షర స్కూల్ విద్యార్థులకు జాతీయ స్థాయి ప్రశంస పత్రాలు, మెమోంటోలతో ఘనంగా సన్మానించి అభినందించారు. అయితే, కేవలం రూ.300ల తక్కువ ఖర్చుతోనే మొబైల్ మైక్రోస్కోప్‌ను రూపొందించడంతో పాటు స్మార్ట్ టెక్నాలజీతో పనిచేసేవిధంగా విద్యార్థులు తయారు చేశారు. దీని ద్వార పరిశీలించే వాటిని స్మార్ట్ ఫోన్‌తో పాటు కంప్యూటర్, ట్యాబ్, ఎల్ఈడీ తెర, లాప్‌ట్యా ప్‌లలో చిత్రాలు, వీడియోల రూపంలో చూసుకునే అవకాశం ఉంది. మరోవైపు అక్షర స్కూల్ విద్యార్థులు జాతీయ స్థాయిలో ప్రతిభ చాటడంతో ఇటు పాఠశాల యాజమాన్యం, తల్లిదండ్రులు సంబరాలు చేసుకున్నారు.

రైతులకు వ్యవసాయ రుణాలు అందించాలి

బొంరాస్‌పేట్,డిసెంబర్31,ప్రభాతవార్త : ఎస్‌బిఐ బ్యాంకులో సిబ్బందిని పెంచి 26గ్రామాలకు చెందిన ఖాతాదారులు,రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని సమస్య పరిష్కరం కోసం జనవరి 3వ తేది నుండి బ్యాంకు ముందు రిలే నిరహార దీక్షలు నిర్వహిస్తామని ప్రజాసంఘాల జిల్లా అధ్యక్షులు కోత్తూర్ చంద్రయ్య తెలిపా రు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బొంరాస్‌పేట్ మండల కేంద్రంలోని స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా బొంరాస్‌పేట్ శాఖలో సిబ్బంది కొరతను తీర్చాలంటూ గత వారంలో రీజినల్ మేనేజర్(ఆర్ఎం)కు వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఈ నెల 19న వినతిపత్రం అందించడం జరిగిందని నేటికి సమస్య పరిష్కరం కాలేదన్నారు. సిబ్బంది కొరతతో రైతులు,ఖాతాదారులకు చాలా ఇబ్బందిగా ఉందని,కోత్త సిబ్బం దిని నియామించడంతో అందరికి ఉపయోగకరంగా ఉంటుందన్నారు. సిబ్బంది కొరత తో బ్యాంకు అనుబంధగా ఉన్న గ్రామాలలో సూమారు 6వేలమంది ఖాతాదారులు ఉన్నారని వీరితోపాటు రైతులకు రైతుబంధు,కోత్తగా పంట రుణాలు మంజూరు చేయడం అలస్యం అవుతుందన్నారు. ఈ జనవరి 3వ తేది వరకు సిబ్బందిని నియమించకపోతే బ్యాంకు ముందు రిలే నిరహారదీక్షలు కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలోవెంకటయ్య, లక్ష్మణ్,చిన్నయ్య, అమృతయ్య,రామకృష్ణ, సోమ్లనాయక్ పాల్గొన్నారు.

గంగపటంను ఊరేగింపుగా తీసుకెళుతున్న యాదవ సంఘం సభ్యులు

మల్లికార్జునస్వామి మహోత్సవంలో ఘనంగా గంగపటం

నర్సాపూర్, డిసెంబర్ 31, ప్రభాతవార్త:

నర్సాపూర్ పట్టణంలో రెండు రోజులుగా శ్రీకేతకీ బ్రమరాంబిక సహిత మల్లిఖార్జునస్వామి వార్షిక మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి ఈ మేరకు ఆదివారం ఒగ్గు పూజారుల అధ్వర్యంలో నర్సాపూర్ యాదవ సంఘం సమక్షంలో గంగపటం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్